



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 283 | గురువారం 09 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


# పెట్టుబడుల ధమాకా



- రూ.87,520 కోట్లతో విశాఖలో ఏఐ డేటా సెంటర్
- రాష్ట్రానికి తొలి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి
- గూగుల్ అనుబంధ సంస్థ 'రైడెన్'కు రైట్‌రైట్
- ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- మొత్తం 1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- వీటితో 67,218 మందికి ఉద్యోగావకాశాలు
- ఐటీ, ఇంధన, ఫుడ్‌ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు ఓకే
- మహారాష్ట్రకు ముంబై ఒక్కటే.. మనకు 3 హబ్‌లు
- విశాఖ, అమరావతి, తిరుపతి హబ్‌లపై ఫోకస్
- 3 ప్రాంతాలూ పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి
- మంత్రి లోకేశ్ ప్రతిపాదన.. సీఎం సమ్మతి
- శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి దాకా విశాఖ ఎకనామిక్ రీజియన్
- ఉమ్మడి పశ్చిమ నుంచి ప్రకాశం వరకు ఇంకోటి
- నెల్లూరు, సీమ జిల్లాలతో మరో జోన్

2లో



# నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపండి

- రాష్ట్రంలో ఆ మద్యం ఎక్కడా కనిపించకూడదు
- తయారీదారులను ఏమాత్రం ఉపేక్షించొద్దు
- మద్యంపై ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పోలీసు, ఎక్సైజ్ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు

2లో



# నేడు ఉత్తర కోస్తా, సీమలో భారీ వర్షాలు

2లో

## 11నబంగాళాఖాతంలో అల్పపీడనం

దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమరిన్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. ఇంకా సముద్రం నుంచి తేమగాలులు భూ ఉపరితలంపైకి వీస్తుండటంతో రాష్ట్రంలో అనేకచోట్ల బుధవారం ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. తిరుపతి జిల్లా దక్కిలిలో 8.4, అనకాపల్లి జిల్లా ఈ.మద్రిపాలెంలో 8, నెల్లూరు జిల్లా దగదర్తిలో 7.6, ఏలూరు జిల్లా కాకర్లమూడిలో 6.2, అల్లూరి జిల్లా అరకులో 6.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరో వారం రోజుల్లో నైరుతి రుతుపవనాలు నిష్క్రమించి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశిస్తాయని, ఈ మధ్యకాలంలో వాతావరణ మార్పుల ప్రభావంతో తీవ్రమైన అనిశ్చితి నెలకొని ఉరుములు,

# నేడు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటన



- కాకినాడ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బారికేడ్లు
- కాకినాడ కలెక్టరేట్‌లో సమావేశం
- ఉప్పాడలో బహిరంగ సభ

2లో

# సమరానికి సై




- నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్
- రెండు విడతల్లో పరిషత్, మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- తొలి విడతకు నేటి నుంచి 11వరకు నామినేషన్ల స్వీకరణ
- 15న ఉపసంహరణ.. 23న ఎన్నికలు..
- రెండో విడతకు 13వ తేదీ నుంచి 15వరకు నామినేషన్లు
- 19న ఉపసంహరణ.. 27న ఎన్నికలు.. నవంబరు11న రెండు విడతల ఓట్ల లెక్కింపు
- ఉమ్మడి జిల్లాలో 778 ఎంపీటీసీ, 74 జడ్పీటీసీ, 1,708 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు
- తొలి విడతలో 37, రెండో విడతలో 38 మండలాల్లో ఎన్నికల నిర్వహణ
- అక్టోబరు 17నుంచి నవంబరు 8వ తేదీ వరకు మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు

2లో

స్థానిక ఎన్నికల సమరానికి రంగం సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్లపై బుధవారం హైకోర్టులో వాదోపవాదాలు జరగగా, తుది తీర్పును గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లతో ఇప్పటికే ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. గురువారం షెడ్యూల్ ప్రకారం జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రెండు విడతల్లో మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించనుంది. మరోవైపు ఎన్నికల నిర్వహణకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది.

గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 75 మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరణ పర్వం మొదలు కానుంది.



# జగన్ ఆటలు ఇక సాగవు..

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఫేక్ డ్రామా మరోసారి బెడిసికొట్టిందని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారంటూ కుట్ర పన్ని.. వైసీపీ అడ్డంగా దొరికిపోయిందని ఎద్దేవా చేశారు. చట్టం నుంచి దోషులెవరూ తప్పించుకోలేరని హెచ్చరిం చారు. కూటమి ప్రభుత్వంపై నిత్యం విషం చిమ్మడమే జగన్ పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు.



# గో బ్యాక్...అంబుజా

- సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై తీవ్ర వ్యతిరేకత
- కాలుష్య భయం....కదం తొక్కిన జనం
- ప్రజాభిప్రాయ సేకరణ భగ్నం
- వెనక్కి తగ్గిన అధికారగణం
- సాయంత్రం మమ అనిపించేందుకు యత్నం
- నాయకులు అంగీకరించకపోవడంతో వాయిదా

-మిగతా 2లో

కాలుష్య భయంతో ప్రజలు కదం తొక్కారు. కొత్త పరిశ్రమ ఏర్పాటుపై కన్నెర్ర చేశారు. బతుకులు నాశనం చేయవద్దంటూ నినదించారు. అధికారుల ఏర్పాట్లను భగ్నం చేశారు. చేయగలిగిందేమీ లేక అధికారులు ఉత్త చేతులతో వెనుతిరిగారు. ఇవీ...బుధవారం అంబుజా సిమెంట్స్ ప్రజాభిప్రాయ సేకరణ సభలో చోటుచేసుకున్న పరిణామాలు.

# ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- నాగార్జున యూనివర్సిటీ వీసీగా వెంకటసత్యనారాయణరాజు
- తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వీసీగా తాతా నర్సింగరావు
- జేఎన్‌టీయూ, యోగి వేమన, ఆర్కిటెక్చర్ వర్సిటీలకు కూడా కొత్త వీసీలు

రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతులను (వైస్ ఛాన్సలర్‌లను) నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## పాస్‌పోర్ట్ ఇచ్చేయండి... మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట

- మిథున్ రెడ్డి అమెరికా వెళ్లేందుకు మార్గం సుగమం
- ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మిథున్ రెడ్డి
- సానుకూలంగా తీర్పు ఇచ్చిన ఏసీబీ న్యాయస్థానం లిక్కర్ స్కాంలో అరెస్టయిన మిథున్ రెడ్డి

2లో



రాజ్యసభ సభ్యుడు మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో భారీ ఊరట లభించింది. న్యూయార్క్ పర్యటన

# పెట్టుబడుల ధమాకా

నవ్యాంధ్రకు మొదటిసారి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) రానుంది. విశాఖలో భారీ స్థాయిలో రూ.87,520 కోట్ల పెట్టుబడితో వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన కృత్రిమ మేధ డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో బుధవారం జరిగిన 11వ ఎస్ఐపీబీ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేశ్, బీసీ జనార్దన్‌రెడ్డి, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు పాల్గొన్నారు. దాదాపు మూడు గంటలు జరిగిన భేటీలో పెట్టుబడులకు సంబంధించి కీలక నిర?యాలు తీసుకున్నారు. రూ.1,14,824 కోట్ల పెట్టుబడులతో .. 67,218 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. మహారాష్ట్రకు ముంబై ఒక్కటే ఎకనామిక్ హబ్‌గా ఉంటే.. మన రాష్ట్రానికి విశాఖపట్నం, అమరావతి, తిరుపతి మూడు ఎకనామిక్ హబ్‌లు ఉన్నాయని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఈ మూడు హబ్‌లను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. రాష్ట్రంలోని మూడు ఎకనామిక్ కారిడార్‌లనూ గ్రోత్ హబ్‌లుగా వినియోగించుకోవాలన్నారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే రాష్ట్రానికి వస్తున్న డేటా సెంటర్లు.. టెక్నాలజీ రంగంలో కీలక మలుపుగా అభివరి?ంచారు. విశాఖ పారిశ్రామికాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎకనామిక్ కారిడార్ తరహాలోనే రాయలసీమలోనూ ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఈ భేటీలో ప్రతిపాదించారు. మూడు ప్రాంతాలనూ పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలన్నారు. ఈ సూచనలతో ముఖ్యమంత్రి ఏకీభవించారు. విశాఖ కేంద్రంగా శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి దాకా విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ప్రకాశం జిల్లా వరకూ మరో ఎకనామిక్ రీజియన్, తిరుపతి కేంద్రంగా నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో జోన్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**ఆగ్రోప్రాసెసింగ్ హబ్‌గా సీమ** రాయలసీమలో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ సిటీ, ఆటోమొబైల్ రంగ కారిడార్లు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా రాయలసీమ ఆగ్రోప్రాసెసింగ్ హబ్‌గా మారుతుందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీనికోసం ల్యాండ్ బ్యాంకును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**రంగాలవారీగా ఆమోదించిన పెట్టుబడులివీ..** విశాఖలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఆధ్వర్యంలో కృత్రిమ మేధ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆమోదం. రూ.87,520 కోట్ల పెట్టుబడితో 200 మందికి ఉద్యోగావకాశాలు. రైడెన్ ఇన్ఫోటెక్ సంస్థకు సబ్సిడీ ధరకు విశాఖలో భూమి. ఆర్థిక, ఆర్థికేతర ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం. రాష్ట్రంలో ఏఐలో శిక్షణ కేంద్రం ఏర్పాటుకు రూ.140 కోట్ల పెట్టుబడితో ఇమేజిన్వోవేట్ టెక్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు ఆమోదం. దీనిద్వారా 3,600 మందికి ఉద్యోగాలు. ఇంధన రంగంలో రూ.16,920 కోట్ల పెట్టుబడులకు పచ్చజెండా. ఇందులో అనంతపురంలో రూ.2,000 కోట్ల పెట్టుబడులతో 400 మెగావాట్ల ఏసీ/580 మెగావాట్ల డీసీ, 800 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ నెలకొల్పేందుకు ఆక్మే ఊర్జా వన్ సంస్థ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం. 1,380 మందికి ఉద్యోగాలు. ఇదే జిల్లాలో రూ.2 వేల కోట్ల పెట్టుబడితో టాటా పవర్ రెన్యువబుల్స్ ఎనర్జీ లిమిటెడ్ 400 మెగావాట్ల ఏసీ, 560 మెగావాట్ల డీసీ సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం, 1,380 మందికి ఉద్యోగాలు. విజయనగరంలో రూ.12,905 కోట్లతో దుగ్గేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటుకు చింతా గ్రీన్‌ఎనర్జీకి అనుమతి.ఆంపిన్ ఎనర్జీ ట్రాన్సిసన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలోరూ.15.10 కోట్లతో కర్నూలు, నంద్యాలలో 2.30 మెగావాట్లతో సోలార్, విండ్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు ఆమోదం. ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో రూ.1,200 కోట్ల పెట్టుబడులకు సమ్మతి.. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 2024-29 ఫుడ్‌ప్రాసెసింగ్ పాలసీ మేరకు ఆహార తయారీ ఉత్పత్తులను అందించేందుకు చేసిన ప్రతిపాదనలకు ఆమోదం. రూ.758 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాలను కల్పిస్తారు. ప్యాకేజ్డ్ ఫుడ్ తయారీ-విక్రయాల్లో రూ.208 కోట్ల పెట్టుబడికి గోద్రెజ్ ఆగ్రోవెట్‌కు గ్రీన్‌సిగ్నల్. సోయా ఉత్పత్తుల తయారీకి రూ.201 కోట్లతో ఎస్‌వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ చేసిన పెట్టుబడి ప్రతిపాదనకు ఆమోదం. అలాగే ఆహార ఉత్పత్తుల తయారీకి రూ.33 కోట్లతో ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ చేసిన ప్రతిపాదనకూ ఆమోదం. పర్యాటకంలో రూ.858 కోట్ల పెట్టుబడి.. 1098 మంది ఉద్యోగావకాశాలు. ఇందులో మెస్సర్స్ దసపల్లా అమరావతి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతిలో రూ.200 కోట్ల పెట్టుబడులతో నిర్మించే హోటల్ నిర్మాణానికి ఆమోదం. అరకు లోయలో రూ.55 కోట్లతో వీఎసకే హోటల్స్, రిసార్ట్స్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్. శ్రీకాకుళంలో రూ.83 కోట్ల పెట్టుబడితో లాడ్జి హోటల్ నిర్మాణానికి శ్రీవేంకటేశ్వర లాడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఆమోదం. అమరావతిలో మెస్సర్స్ సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.177 కోట్లతో హోటల్ నిర్మాణానికి అనుమతి.పారిశ్రామిక రంగంలో రూ.5,800 కోట్ల పెట్టుబడులు.

# నేడు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటన

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం కాకినాడ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మే రకు ఆయన పర్యటన అధికారికంగా ఖరారైం ది. ముందుగా కాకినాడ కలెక్టరేట్‌లో జరిగే స మావేశంలో పాల్గొంటారు. అనంతరం ఉప్పా డలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. గురువారంఉదయం8.15గంటలకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంనుంచి బయలుదేరి గన్నవరం ఎ యిర్‌పోర్టుకు వెళ్తారు. అక్కడినుంచి ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడినుంచి హెలి కాప్టర్‌లో కాకినాడలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ కు వస్తారు. అక్కడినుంచి ఉదయం 10గంటలకు కాకినాడ కలెక్టరేట్‌కు చేరుకుంటారు. కలెక్టరేట్‌లో ఉదయం 10గంటలనుంచి మధ్యా హ్నం 12గంటల వరకూ మత్స్యకార సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీతో సముద్రంలో కాలుష్యం, నష్టపరిహా రం చెల్లింపు తదితర అంశాలపై నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. ఉప్పాడ ప్రాంత మత్స్యకారుల సమస్యలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అనంతరం కాకినాడలోని జీఆర్‌టీ హోటల్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటల వరకూ అక్కడే ఉంటారు. అక్కడ జనసేన నాయకులతో సమావేశమయ్యే అవకాశం ఉంది. అనంతరం పోలీసు పెరేడ్‌గ్రౌండ్స్‌కు చే రుకుని హెలికాప్టర్‌లో కొత్తపల్లి మండలం ఉప్పాడ చేరుకుంటారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 4.10గంటలవరకూ ఉప్పాడ సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనం తరం అక్కడినుంచి హెలికాప్టర్‌లో 4.45గం టలకు రాజమహేంద్రవరంఎయిర్‌పోర్టుకు చేరు కుని ప్రత్యేక విమానంలో గన్నవరం వెళ్లి అ క్కడినుంచి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి వెళ్తారు. ఈ పర్యటన మొత్తం మత్స్య కార సంఘాల ప్రతినిధులతో సమావేశమై వా రిసమస్యలు తెలుసుకోవడంతోపాటు వాటిని ఎలా పరిష్కరించాలనే అంశంపై పవన్ ద ృష్టిసారిస్తారని, ఉప్పాడలో బహిరంగసభ ఏర్పా టుతో మత్స్యకారులకు భరోసా కల్పించేలా ఆయన ప్రసంగిస్తారని భావిస్తున్నారు.

**కలెక్టరేట్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు** 8 డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ పర్యటన నేపథ్యంలో ప్రాంగణంలో బారికేడ్లు ఏర్పాటు డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ కాకినాడ పర్య ట న నేపథ్యంలో భారీగా బలగాలను మోహరిస్తు న్నారు. కలెక్టరేట్‌లో గురువారం ఉదయం 10 గంటలకు ఆయన జిల్లా కలెక్టర్, మత్స్యకార ప్ర తినిధులు, అధికారులతో సమావేశం కానున్నా రు. ఈనేపథ్యంలో కలెక్టరేట్‌లో భారీగా బారికే డ్లు ఏర్పాట్లుచేశారు. కొంతకాలంగా యు.కొత్తప ల్లి మండలంలోని మత్స్యకారులు సముద్రంలో కాలుష్యం కారణంగా చేపలవేట సాగడంలేదని ఆందోళనలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో ముం దు జాగ్రత్తగా కలెక్టరేట్‌వద్ద భారీగా బారికేడ్లు, పోలీసుబలగాలను మోహరిస్తున్నారు. డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ సమావేశానికి వెళ్లే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీచేసి పంపే అవకాశా లు ఉన్నాయి. కలెక్టరేట్ ప్రధాన ద్వారం దగ్గర నుంచి సమావేశం జరిగే వివేకానంద హాలు వ రకు ఒక ప్రత్యేకలైనులో సమావేశానికి హాజర య్యే మత్స్యకార సంఘాల ప్రతినిధులు, అధికా రులను పంపేందుకు ఏర్పాట్లుచేశారు. కలెక్టరే ట్‌కు వెనుకవైపు ఉన్న ద్వారాలను మూసివేసి పోలీసులు పహారా కాయనున్నారు. జిల్లాలో డి ప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్ల బందోబస్తును ఎస్పీ బిందుమాధవ్ ప్రత్యేకంగా సమీక్షించారు. పవన్ పర్యటించే అన్నిప్రాంతాలను బుధవారం ఆయన ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. **ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్** డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ షాన మోహన బుధవారం పరిశీలించా రు. కాకినాడ కలెక్టరేట్‌లో సమావేశం జరిగే వి వేకానంద హాలుతోపాటు ప్రాంగణంలో ఏర్పా ట్లను తనిఖీచేశారు. పిఠాపురం నియోజకవర్గం లో పవనకల్యాణ్ పర్యటన ఏర్పాట్లు పరిశీలిం చిఅధికారులకు ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చారు.

# సమరానికి సై..

**రెండు విడతల్లో ఎన్నికలు..** ప్రభుత్వం తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. గురువారం పరిషత్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 75 మండలాలు ఉన్నాయి. వీటిలో ములుగు జిల్లా మంగపేట మండలంలో ఎన్నికలపై కోర్టు స్టే ఉండటంతో అక్కడ మినహా మిగతా 74 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి విడతలో ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 12వ తేదీన నామినేషన్ల పరిశీన, 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అలాగే రెండో విడతలో 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే 16వ తేదీన నామినేషన్ల పరిశీలన, 19వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 27 తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక సర్పంచ్ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నారు. తొలి విడత 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 20వ తేదీన నామినేషన్ల పరిశీలన, 23వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 31న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేయనున్నారు. రెండో విడత సర్పంచ్ ఎన్నికలకు 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిచించనున్నారు. 24వ తేదీన పరిశీలన, 27వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. నవంబరు 4వ తేదీన ఎన్నికలు నిర్వహించి, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేయనున్నారు. మూడో విడత 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 28వ తేదీన నామినేషన్ల పరిశీలన చేపట్టి, 31వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. నవంబరు 8వ తేదీన ఎన్నికలు నిర్వహించి, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టి, విజేతలను ప్రకటించనున్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్లను నవంబరు 11వ తేదీన చేపట్టనున్నారు. 75 జడ్పీటీసీ, 778 ఎంపీటీసీ, 1,078జీపీలకు ఎన్నికలు స్థానిక సంస్థల నోటిఫికేషన్ విడుదల కానుండటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. తొలుత పరిషత్ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించారు. మొత్తం ఉమ్మడి జిల్లాలో 75 మండలాల్లో 778 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అయితే మలుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై కోర్టులో కేసు ఉండటంతో ఇక్కడ ఎన్నికలు నిర్వహించటం లేదు. 74జడ్పీటీసీ స్థానాలకే ఈసారి ఎన్నికలు జరుగనున్నాయి. అలాగే మంగపేట మండలంలోని 14ఎంపీటీసీ స్థానాలకు కూడా ఎన్నికలు లేకపోవటంతో 764 ఎంపీటీసీ స్థానాలకే ఎన్నికలు జరుగనున్నాయి. 1,708 గ్రామపంచాతీలు ఉండగా, మంగపేట మండలంలోని 55జీపీలు పోగా, 1,653 జీపీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. కోర్టు తీర్పు వచ్చిన తరువాత మంగపేట మండలంలోని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచులతో పాటు 14,786 వార్డులకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచులను కూడా ఎన్నిక చేయనున్నారు. మొత్తం 75 మండలాలు ఉండగా, తొలి విడతలో 37 మండలాలు, రెండో విడతలో 38మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

**బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తు ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసింది. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీలకు 27శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. వీటికి 42శాతం బీసీ రిజర్వేషన్లు కలిపితే 69శాతం రిజర్వేష్లు అవుతుంది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించకూడదని రెడ్డి జాగ ృతి నేతలు హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం జాగ ృతి నేతలు, ప్రభుత్వం తరుపున హైకోర్టులో వాదనలు వినిపించారు. సుదీరంగా సాగిన వాదనల అనంతరం హైకోర్టు గురువారం మధ్యాహ్నానికి తీర్పు వాయిదా వేసింది. అయితే ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం 10.30గంటలకు నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. దీంతో కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికి. షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తొలి రోజే పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారు. పార్టీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు గురువారం నామినేషన్‌లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్, బీజేపీ నేతలు మాత్రం హైకోర్టు తీర్పు వచ్చే వరకు ఎదురుచూడాలని నిర?యించకున్నారు.

# ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకం

బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలక యూనివర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించడంతో పాలన, విద్యా కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి.

ఈ ఉత్తర్వుల ప్రకారం, గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి వెంకటసత్యనారాయణరాజు సమంతపుడిని, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తాతా నర్సింగరావును వీసీలుగా నియమించారు. అదేవిధంగా, కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి బి. జయరామిరెడ్డి, విజయనగరంలోని జేఎన్‌టీయూకు వి. వెంకటసుబ్బారావు, కడప యోగి వేమన విశ్వవిద్యాలయానికి రాజశేఖర్ బెల్లంకొండను వీసీలుగా నియమిస్తూ గవర్నర్ నిర?యం తీసుకున్నారు.రాష్ట్రంలోని ఈ కీలక విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, పరిశోధనలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ నియామకాలు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన వీసీలు తమ అనుభవంతో ఆయా విశ్వవిద్యాలయాల అభివ ృద్ధికి దోహదపడతారని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నియామకాలతో వర్సిటీల పాలన, విద్యా కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు.

# నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపండి

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని ఏమాత్రం ఉపేక్షించొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నకిలీతో ప్రజల ప్రాణాలు హరించే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అలాంటి మద్యం తయారీ కేంద్రాలుగానీ, తయారుచేసే వ్యక్తులు కూడా ఉండకూడదని స్పష్టంచేశారు. నకిలీ మద్యం వ్యవహారంపై పోలీసు, ఎక్సైజ్ శాఖలతో బుధవారం సచివాలయంలో సమీక్షించారు. ములకలచెరువు కేసులో ఇప్పటివరకూ 21 మందిని నిందితులుగా గుర్తించామని, అందులో ఇప్పటివరకూ 12 మందిని అరెస్టు చేశామని అధికారులు వివరించారు. ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావు లావాదేవీలు, వ్యాపారాలపై విచారణ చేస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నంలో దొరికిన నకిలీ మద్యం వ్యవహారంలో 12 మందిని నిందితులుగా గుర్తించి, ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఎంకు వివరించారు. ములకలచెరువు వ్యవహారంపై రాజకీయ పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఈ సందర్భంగా సీఎం అన్నారు. నకిలీ మద్యం రాష్ట్రమంతటా ఉందంటూ ప్రజల్ని భయపెడుతున్నారని, ప్రతి మూడు సీసాల్లో ఒక నకిలీ అని ఫేక్ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని మంత్రులు అర్థంచేసుకుని, ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆదేశించారు. నకిలీ మద్యం కారణంగానే అక్కడ చనిపోయారు, ఇక్కడ చనిపోయారు అంటూ ప్రచారం చేస్తున్నారని, ప్రతి ఆరోపణపైనా విచారణ జరపాలని అధికారులకు స్పష్టంచేశారు. అవసరమైతే మ ృతికి కారణాలను సైంటిఫిక్ విధానంలో తెలుసుకుని వాస్తవాలు వెల్లడించాలన్నారు. ఏది నిజమో చెప్పడంతో పాటు రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ మద్యంతో చనిపోయారని ఎవరైనా అంటే దానికి రుజువులు అడగాలని, తప్పుడు ప్రచారం అని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మీడియాలోనైనా, సోషల్ మీడియాలోనైనా తప్పుడు ప్రచారం చేస్తే ఉపేక్షించవద్దన్నారు.

**వైసీపీ డ్రామాలు మర్చిపోవద్దు** 2019లో వివేకానందరెడ్డి హత్య కేసులో వైసీపీ ఆడిన డ్రామాలు మర్చిపోద్దని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం సూచించారు. ప్రజలను నమ్మించేందుకు వైసీపీ వాళ్లు చేసే తప్పుడు ప్రచారాలను మంత్రులు తిప్పికొట్టాలన్నారు. ఈ విషయంలో మరింత చురుగ్గా ఉండాలని సూచించారు. వైసీపీ గత చరిత్ర, రాజకీయ కుట్రలను ప్రజల్లో పెట్టి ఎండగట్టాలన్నారు. ప్రతి ఘటన, సమస్యపై ప్రభుత్వం స్పందిస్తుండటంతో విమర్శలు చేయడానికి వైసీపీకి కారణాలు దొరకడం లేదని, అందుకే తప్పుడు ప్రచారాలతో రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల హామీలన్నీ అమలుచేయడంతో వేరే కారణాలు దొరక్క వైసీపీ ఫేక్ ప్రచారాలను నమ్ముకుందన్నారు. ఏది మంచి, ఏది చెడో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గో బ్యాక్...అంబుజా

గంగవరం పోర్టుకు ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో పెదగంట్యాడ వద్ద కణితి గెడ్డను ఆనుకొని అదానీ యాజమాన్యం అంబుజా సిమెంట్స్ కంపెనీ పెట్టాలని నిర?యించిన సంగతి తెలిసిందే. దీనిపై పెదగంట్యాడ ఉక్కు నిర్వాసితుల కాలనీలోని క్రీడా మైదానంలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణకు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఏర్పాట్లు చేశారు. దీనికి సమీపంలోని 20 గ్రామాల ప్రజలు, ఉక్కు కార్మిక సంఘ నాయకులు తరలివచ్చారు. అందరి కంటే ముందు అక్కడకు సీపీఎం నాయకులు జగ్గునాయుడు, సీఐటీయూ నాయకులు కుమార్, స్టీల్ ప్లాంటు పరిరక్షణ కమిటీ కన్వీనర్ అయోధ్యరామ్, తదితరులు చేరుకుని ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వారిని హార్బర్ ఏసీపీ కాళిదాసు గేటు వద్దనే కొద్దిసేపు ఆపేశారు. ఆందోళన చేయకుండా అభిప్రాయాలు చెప్పాలని లోపలకు అనుమతించారు. పెద్ద సంఖ్యలో వచ్చిన స్థానికులు ముఖ్యంగా మహిళలు అదానీ గంగవరం పోర్టు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోర్టు కాలుష్యం నుంచి కాపాడాలని తాము చాలాకాలంగా కోరుతుంటే పట్టించుకోకుండా, ఇప్పుడు మరో కాలుష్య పరిశ్రమ అంబుజా సిమెంట్స్‌ను ఎలా ఏర్పాటు చేస్తారంటూ ప్రశ్నించారు. 'గో బ్యాక్ అదానీ', 'గో బ్యాక్ అంబుజా'...అంటూ నినాదాలు చేశారు. 'పరిశ్రమలు..పెట్టుబడులు..ఉపాధి అవకాశాలు' అంటూ ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వ పెద్దలకు ప్రజల ఆరోగ్యం పట్టదా?, ప్రాణాలు తీసే పరిశ్రమలు అనుమతిస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ ఆందోళన తీవ్రరూపం దాల్చింది. కుర్చీలను బయటకు విసిరేశారు. బారికేడ్లు తొలగించారు. చివరకు వేదికను కూడా కూల్చివేశారు. పోలీసులు కొందరు నిరసనకారులను ఆపే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

**వేదికకు దూరంగా అధికారులు** ప్రజాభిప్రాయ సేకరణకు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ప్రొటోకాల్ డ్యూటీకి ఆర్‌డీఓ శ్రీలేఖ, ఏపీ పీసీబీ నుంచి ఈఈ ముకుందరావు, పెదగంట్యాడ తహశీల్దార్ అమల మైదానం వద్దకు వచ్చారు. అయితే ఆందోళన తీవ్రంగా ఉండడంతో పోలీసులు వారిని వేదిక వద్దకు రానీయలేదు. వెనుకనున్న తహశీల్దార్ కార్యాలయంలోనే ఉంచేశారు.

**వేదికపై అదానీ మనుషులు!** ప్రజాభిప్రాయ సేకరణ వేదికపై అదానీ గ్రూపునకు చెందిన వ్యక్తులు పెద్ద సంఖ్యలో మోహరించారు. జరుగుతున్న ఆందోళన అంతా ఓ వ్యక్తి సెల్‌ఫోన్‌లో వీడియో ద్వారా తమ పెద్దలకు చూపించారు. వేదిక వద్దకు సీఐటీయూ నాయకుడు కుమార్ చేరుకొని నిరసన వ్యక్తంచేయగా ఆయన్ను పోలీసులతో బయటకు పంపించే వరకు అదానీ మనుషులు ఒప్పుకోలేదు.

**ఆర్‌డీఓ మాట వినని ఆందోళనకారులు** మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఆర్‌డీఓ శ్రీలేఖ, పీసీబీ ఈఈ ముకుందరావుతో కలిసి మైదానంలోకి ప్రవేశించారు. మహిళలు, సీనియర్ సిటిజన్లు గుంపులు గుంపులుగా కనిపించగా వారితో మాట్లాడడానికి యత్నించారు. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడానికి అవకాశం ఇవ్వాలని, అభిప్రాయాలు చెప్పాలని ఆమె నచ్చజెప్పడానికి యత్నించగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ఈ కార్యక్రమం రద్దు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని వారు స్పష్టంచేయడంతో చేసేది లేక ఆమె ఈఈతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలోకి వెళ్లిపోయారు.

**సీఎంఓ నుంచి ప్రాజెక్టుపై ఆరా** ఈ ఆందోళన, నిరసన అంతా టీవీ ఛానళ్లలో రావడంతో సీఎంఓ నుంచి విశాఖపట్నం అధికారులకు ఫోన్ చేసి, అంబుజా సిమెంట్ ప్రాజెక్టు వివరాలు అర్జంట్‌గా పంపాలంటూ కోరడం గమనార్హం. దీంతో అధికారులు అప్పటికప్పుడు వివరాలు పంపించారు. **మమ అనిపించేందుకు మంతనాలు** అంబుజా సిమెంట్స్ ఏర్పాటుకు ఏదో విధంగా ప్రజాభిప్రాయ సేకరణ చేయడానికి అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఆందోళన మధ్యాహ్నం ఒంటి గంటకే ముగిసిపోగా అధికారులు సాయంత్రం ఆరు గంటల వరకు పెదగంట్యాడలోనే ఉన్నారు. అదానీకి అనుకూలమైన వారితో చిన్న సమావేశం ఏర్పాటుచేసి, అభిప్రాయాలు తీసుకొని మమ అనిపించాలని యత్నించారు. మరోవైపు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ స్థానిక రాజకీయ పార్టీల నాయకులను సాయంత్రం ఐదు గంటలకు పెదగంట్యాడ తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించుకొని చర్చలు జరిపారు. ప్రజలు పరిశ్రమను వ్యతిరేకించినా, అంగీకరించినా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం అనివార్యమని, దీనికి సహకరించాలని కోరారు. అందరికీ అంగీకారమైతే అక్కడికక్కడే అందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెప్పారు. దీనికి సదరు నాయకులు అంగీకరించలేదు. అయితే ఈ నెలాఖరులోగా తేదీని ఖరారు చేస్తామని, అప్పుడు అంతా వచ్చి అభిప్రాయాలు చెప్పాలని, ఆందోళన చేయవద్దని జేసీ సూచించారు.

## పాస్‌పోర్ట్ ఇచ్చేయండి... మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట

ఏపీ లిక్కనిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. కొన్ని షరతులకు లోబడి ఆయన పాస్‌పోర్ట్‌ను తిరిగి జారీ చేయాలని ఆదేశిస్తూ బుధవారం కీలక తీర్పు వెలువరించింది.ర్ స్కాం కేసుకు సంబంధించి అరెస్టయిన సమయంలో మిథున్ రెడ్డి తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సమర్పించాల్సి వచ్చింది. అప్పటి నుంచి అది కోర్టు ఆధీనంలోనే ఉంది. అయితే, తాను అత్యవసరంగా న్యూయార్క్ వెళ్లాల్సి ఉన్నందున పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని అభ్యర్థిస్తూ ఆయన ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, మిథున్ రెడ్డి వాదనలతో ఏకీభవించింది. ఆయన విదేశీ పర్యటనకు అనుమతిస్తూ, పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో విదేశాలకు వెళ్లే ముందు తప్పనిసరిగా కోర్టు అనుమతి తీసుకోవాలని, దర్యాప్తు సంస్థల విచారణకు పూర్తిగా సహకరించాలని స్పష్టమైన షరతులు విధించినట్టు తెలుస్తోంది.

## నేడు ఉత్తర కోస్తా, సీమలో భారీ వర్షాలు

పిడుగులు సంభవిస్తున్నాయని వాతావరణ అధికారి ఒకరు తెలిపారు. ఈనెల పదో తేదీన ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, దాని ప్రభావంతో 11న అల్పపీడనం ఏర్పడనున్నట్టు పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్, ఒడిశాల్లో వర్షాలు కురుస్తాయని, ఉత్తరకోస్తాలోనూ కురిసే అవకాశం ఉందని తెలిపారు. కాగా, రానున్న రెండు రోజులు ఉత్తరాంధ్ర, రాయలసీమలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గురువారం అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# రెడ్‌క్రాస్ సమాజ సేవా విస్తరణ దిశగా కొత్త కమిటీ అడుగులు






## రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నిక

**నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో, అక్టోబర్ 8:–** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఏజీఎం సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఇన్చార్జ్ రెడ్ క్రాస్ చైర్మన్, డిఆర్ఓ రాము నాయక్ గారు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఏజీఎం సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు రెడ్ క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయడం, సమాజ సేవలను విస్తరించడం లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత కమిటీలోని కొంతమంది సభ్యులతో పాటు పట్టణంలోని ప్రముఖ వైద్యులను, విద్యాసంస్థల ప్రతినిధులను చేర్చి కొత్త కమిటీని రూపుదిద్దారన్నారు. అలాగే, కొంతమంది పట్టణ ప్రముఖులను ఎక్స్–ఆఫీషియో సభ్యులుగా చేర్చనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నికవగా, వైస్ చైర్మన్‌గా డాక్టర్ మమతారెడ్డి, కోశాధికారిగా డి. నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మేనేజ్మెంట్ కమిటీలో డాక్టర్ ఆరిఫా భాను, డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ నెరవాటి అరుణకుమారి, ఉస్మాన్ భాష, పేరుసోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాక ృష?య్య, శ్రీశైలం నాగశేషయ్య, యాకూబ్ తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర కోశాధికారి రామచంద్ర రాజు అబ్జర్వర్‌గా హాజరయ్యారు. కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కే.జీ. గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ ప్రస్తుత జిల్లా సెక్రటరీ మరియు కలెక్టరేట్ ఏఓ శుభకర్, జిల్లా కోఆపరేటివ్ డివిజన్ అధికారి (ఎన్నికల అధికారి) జానకిరాముడు, సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎన్నికైన చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ, "గౌరవ జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించే దిశగా క ృషి చేస్తాం. ప్రతి కాలేజీ, ప్రతి పాఠశాలలో జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ యూనిట్లను ఏర్పాటు చేసి, విపత్కర పరిస్థితుల్లో సహాయక సైన్యంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. పట్టణంలోని వైద్యులు, విద్యాసంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ సభ్యులతో సమన్వయంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు క ృషి చేస్తామని దస్తగిరి పర్ల తెలిపారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలకు సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా అధికారులకు, రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రతినిధులకు, జిల్లా రెడ్ క్రాస్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# స్టేట్ బ్యాంక్ కాలనీ లో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 08 . (నంది పత్రిక ):** ఆంధ్ర రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ ఆదేశాలతో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ నాయకత్వంలో తెలుగు దేశం నాయకులు లయన్ ఇమ్మడి వెంకటరామక ృష?డు ఆధ్వర్యంలో 16వ వార్డు స్టేట్ బ్యాంక్ కాలనీ నందు స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో 16వ వార్డు తెలుగు దేశం నాయకులు16వ వార్డు ఇన్చార్జి ముక్కమళ్ళ వీరేంద్ర సింహా రెడ్డి , ఇమ్మడి వెంకటరామక ృష?డు, చెన్నకేశవ, బద్రి శెట్టి రవి కుమార్ బూత్ ఇన్చార్జ్ లు సచ్చివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందిలేకుండా యూరియా పంపిణీ చేస్తాం

### -ఎ వో ఆమిరున్నిసా బేగం



**కొత్తపల్లి – నంది పత్రిక :** రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా యూరియా పంపిణీ చేస్తామని మండల వ్యవసాయాధికారి అమిరున్నీసా బేగం సూచించారు. బుధవారం స్థానిక మనగ్రోమోర్ సెంటర్ నందు యూరియా పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతు ఖరీఫ్ సీజన్ నందు వరిరైతుల అవసరాలమేరకు యూరియా తెప్పించామన్నారు. 11.98 టన్నుల యూరియాను సుమారు 250 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. ఇంకా రైతులకు అవసరం అయితే మరళ తెప్పిస్తామని రైతులు యూరియా పై ఆందోళన పడొద్దన్నారు. మనగ్రోమోర్ సెంటర్ నిర్వహకులు కూడా రైతులకు ఎటువంటి సమస్యలేకుండా యూరియా పంపిణీ చేయాలని సూచించారు. యూరియా స్టాక్ రికార్డులు, పంపిణి రిసిప్టను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.



# బెస్ట్ టీచర్స్ అవార్డులను ప్రధానం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్








**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 08 . (నంది పత్రిక ):** నంద్యాల .. ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్కే ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు ఫంక్షన్ కు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , అపుస్మా చైర్మన్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు . ఈ కార్యక్రమానికి అపుస్మా నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను ప్రదానం చేస్తుందని దాన్ని ఆధారంగా తీసుకొని ప్రవేట్ స్కూల్లో మంచి బోధన చేసే వారిని కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) వారు నిర్వహించిన ఈ అవార్డు కార్యక్రమం మంచి శుభపరిణామం అని అన్నారు. ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకాలని , జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు . వినూత్న బోధనా పద్ధతులలో , విద్యార్థుల వ ృద్ధికి అంకితభావం, క్లిష్ట పరిస్థితుల్లోనూ అభ్యాస విజయాలను పెంపొందడంలో , సూర్తిదాయకమైన బోధన వంటి విషయాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అపుస్మా వారి బెస్ట్ టీచర్స్ అవార్డుల ప్రదానోత్సవంలో గుర్తింపు దక్కిందన్నారు . ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు ఉంటే నా ద ృష్టికి తీసుకొని రావాలని వాటిని కచ్చితంగా పరిష్కరిస్తానని తెలియజేశారు . అనంతరం అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు లోగోను ఆవిష్కరించారు అలాగే బెస్ట్ టీచర్స్ అవార్డు పొందిన వారిని మేమేంటోతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అపుస్మా స్టేట్ ప్రెసిడెంట్ తులసి విష? ప్రసాద్ , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , అపుస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శాంతినికేతన్ స్కూల్స్ అధినేత సుధాకర్ , రామక ృష? విద్య సంస్థల అధినేత డాక్టర్ జి రామక ృషా?రెడ్డి , గురు రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత దస్తగిరి రెడ్డి , రావుస్ విద్యాసంస్థల అధినేత అప్పారావు , కేశవరెడ్డి విద్యా సంస్థల అధినేత నాగిరెడ్డి కేశవరెడ్డి , వెంకటస్వామి , వికాస్ వలి , ఇషాక్ వలి , హుస్సేన్ భాష ,ఉత్తేజ్ కుమార్ ,హుస్సేన్ వలి , మోహిన్ మరియు భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# కొమరం భీమ్ 85 వ వర్ధంతి




**కర్నూలు. అక్టోబర్ 08 . (నంది పత్రిక ):** జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన యోధుడు కొమరం భీమ్ అని యస్సీ యస్టీ బిసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. స్థానిక కర్నూలు నగరం నందలి మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కొమరంభీమ్ 85 వ వర్ధంతి సందరరేగా పట్నం రాజేశ్వరి ఆ మహా యోధులు కొమరంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో జన్మించిన కొమరంభీమ్ ఆదివాసీల హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అలుపెరుగని గిరిజన ఉద్యమ నాయకులు అని ఆమె అన్నారు. కొమరంభీమ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే దిశగా యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక పనిచేస్తుందని ఆమె తెలిపారు.

# స్వర్గధామం నందు 1000 పూల మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 08 . (నంది పత్రిక ):** నంద్యాల స్థానిక భీమవరం రస్తాలో ఉన్న స్వర్గధామం నందు 1000 పూల మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని మొక్కలు నాటారు అలాగే పోయిన సంవత్సరం దసరాకి మంత్రి ఫరూక్ చేతుల మీదుగా నాటిన నాలుగువేల పూల మొక్కలు ఈరోజు ఒక అందమైన బ ృందావనంగా తీర్చిదిద్దబడ్డాయని ఆనందం వ్యక్తం చేశారు .ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దురరేమైన పరిస్థితుల్లో పబ్లిక్ టాయిలెట్స్ గా వాడుకునే స్మశానవాటికలను నవనిర్మాణ సమితి ఒక ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన స్మశాన వాటికలుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు . ఈ స్వర్గధామం రాయలసీమలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జడ్చర్ల పట్టణాల నుంచి కూడా వచ్చి స్వర్గధామాన్ని ఏ విధంగా నిర్వహించేది తెలుసుకొని పోవడం నంద్యాల స్వర్గధామం యొక్క క ృషిని అభినందించదగ్గ విషయం అన్నారు . అంతేకాకుండా ఇందులో పనిచేస్తున్న స్వర్గధామం సేవకులు కూడా ఎవరిని ఇబ్బంది పెట్టకుండా అన్ని సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.స్వర్గ ధామం అధ్యక్షులుగా డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఇంకా కొన్ని వసతులు ఈ స్వర్గధామం లో చేయవలసిన అవసరం ఉంది దానికోసం ఆర్థిక వనరుల అవసరం ఉందని చెప్పడం జరిగింది.ఇంకొక వెకుంఠ ఒక వైకుంఠ రథం ఇంకా కావలసిన అవసరముంది. అలాగే నంద్యాల చుట్టుపక్కన గ్రామాలకు కూడా స్వర్గధామం సేవలను ఇవ్వడానికి మేము రెడీగా ఉన్నాము అని చెప్పడం జరిగింది . అనంతరం మంత్రి ఫరూక్ చేతుల మీదుగా స్వఛ్ ఆంధ్రప్రదేశ్ అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , నెరవాటి సత్యనారాయణ , ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున , పబ్బతి వేణు , గెలివి రామక ృష?, సి. రాజశేఖర్, కొమ్మ హరి, సముద్రాల పాండురంగయ్య, బొగ్గరపు సత్యనారాయణ, బాబురావు, చిత్తలూరు రాంప్రసాద్, నెరవాటి మధు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక......** ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్న సందరరేగా ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు...మంగళవారం నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..11 ప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాటు చేస్తున్న సందరరేగా కలెక్టర్ ఆ ప్రదేశాలను పరిశీలిస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణం, బ్యారికేడింగ్, బహిరంగ సభకు వచ్చేందుకు వీలుగా కనెక్టివిటీ రోడ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు...మెయిన్ వెన్యూ, గ్రీన్ రూమ్స్, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పబ్లిక్ మీటింగ్, పార్కింగ్, హెలిప్యాడ్, అవసరం ఉన్న తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... అనంతరం నన్నూరు గ్రామ సచివాలయంలో జిల్లా వైద్యాధికారులతో చర్చించారు. 11 పార్కింగ్ ప్రాంతాల్లో 2 బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్లను ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ క్యాంప్ లను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.. బహిరంగ సభ ప్రదేశంలో విఐపి ల కొరకు 10 పడకల హాస్పిటల్, ప్రజల కొరకు 20 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు.. హెలిప్యాడ్ మరియు ఓర్వకల్లు పిహెచ్సి ల వద్ద స్పెషలిస్ట్ డాక్టర్స్, ఎమర్జెన్సీ మెడికల్ టీమ్, మందులు, స్ట్రెచర్, వీల్ చైర్, అవసరమైన మెడికల్ పరికరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఎటువంటి లోపాలు ఉండకూడదని తప్పవని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఏర్పాట్లపై సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ తో చర్చించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, డిపిఓ భాస్కర్, ఐసిడిఎస్ పిడి విజయ పాల్గొన్నారు....



# నగరపాలక సిబ్బందికి స్టేషనరీ పంపిణీ

**కర్నూలు నంది పత్రిక....** నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు వివిధ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అవసరమైన స్టేషనరీ సామగ్రిని బుధవారం మేనేజర్ యన్. చిన్నరాముడు పంపిణీ చేశారు. కార్యాలయ కార్యకలాపాలు సమర్థవంతంగా సాగేందుకు స్టేషనరీ సరఫరా కీలకమని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా సేవల నాణ్యతను పెంపొందించవచ్చని ఆయన అన్నారు. సిబ్బంది పనితీరును మరింత బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలను దశలవారీగా అందిస్తున్నామని తెలిపారు. కార్యాలయ పనుల్లో వేగం, ఖచ్చితత్వం పెంచడం లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని చెప్పారు. స్టేషనరీ దుర్వినియోగం చేయరాదని మేనేజర్ సూచించారు.



# విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం.





### విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీఠ కేంద్రీయ విద్యాలయంలో సీటు వచ్చిందంటే అదృష్టవంతులు.
### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**డోన్. అక్టోబర్ 08 . (నంది పత్రిక ):**నేటి తరం విద్యార్థులకు భారతీయ సంస్కృతీ, సంప్రదాయ విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అని, కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేందుకు సీటు వచ్చిందంటే వారి పిల్లలు అదృష్ట వంతులని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన నిధులు కూడా అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నూతన కేంద్రీయ విద్యాలయ తరగతులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.ఈ సందర్బంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యపట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు తీసుకెళ్లుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు అధిక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి ప్రిన్సిపాల్ ను బదిలీ చేసి ఆ మంచి కార్యక్రమం పూర్తి చేసేలా ప్రభుత్వం బాధ్యత అప్పగిస్తుందని, మూడు సమస్యలు తొలగించి నాల్గవ బాధ్యత డోన్ కేంద్రీయ విద్యాలయం అప్పగించడంతో ఎన్నో సమస్యలు ఉన్నా తక్కువ సమయంలో వాటిని పూర్తి చేసి నేడు డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభం కావడానికి శ్రమించిన ప్రిన్సిపాల్ ఎం. మాలిక్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి అనడంతో హార్షధ్వనాలు మొగాయి.ఎవరో తెచ్చింది కాదని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కవగా ఉన్న చోట, ప్రతి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తుందని, అందులో భాగంగానే నంద్యాలలో ఏర్పాటు చేయాల్సిన ఈ విద్యాలయం డోన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రం నంద్యాలలో కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అధికంగా ఉండడంతో మరో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర ప్రభుత్వంను కోరగా మంజూరుకు అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేందుకు చాలా పోటీ ఉందని, ఇక్కడ సీటు వచ్చిందంటే మీ పిల్లలు ఎంతో అదృష్టవంతులని, వారు ఇక సెటిల్ అయినట్లేనని, తల్లిదండ్రులు నిచ్చింతగా ఉండొచ్చాన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే సిలబస్ తో ఇక్కడ విద్య అందుతుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ అయ్యేప్పుడు విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఒకే సిలబస్ తో కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన ఉంటుందనీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇక్కడ ఉంటుందన్నారు. హిందీ చదవడం, వ్రాయడం నేర్చుకున్న విద్యార్థులు దేశంలో ఎక్కడైనా రానించగలరని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాను పార్లమెంటరీ విద్యా సలహా కమిటీ సభ్యురాలుగా ఉన్నానని, ఈ అవకాశం ఉపయోగించుకొని రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు ఎక్కువ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు. డోన్ కేంద్రీయ విద్యాలయంలో చదువుకునే విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలని, ఏ అవసరం వచ్చిన తనకు ఫోన్ ద్వారా కలిసి సమస్య పరిష్కారించుకోవాలని, విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్ డి ఓ కె. పి. నరసింహులు, డోన్ అర్బన్ సి ఐ ఇరాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# పోషకాహారం వల్లే ఆరోగ్యం పదిలం





### - ఐసీడీస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ

**కొత్తపల్లి - నంది పత్రిక :** పోషకాహారం వల్లే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు బుధవారం శివపురం గ్రామంలో పోషణ మహా వేడుకలునిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ . తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన మరియు హ్యాండ్ వాష్ పైన అవగాహన కల్పించారు.గరవేతులు బాలింతలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలు మరియు 18 సంవత్సరాల లోపు కిశోర బాలికలు సరైనటువంటి పోషకాహారం తీసుకోకపోవడం వల్ల ఏర్పడే నష్టాలు వివరించారు. ముఖ్యంగా రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా సమతుల ఆహారం తీసుకోవాలని చెప్పారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు బిడ్డకు మొదటి వ్యాక్సిన్ లాగా పని చేస్తాయని ఆ తర్వాత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత అనుబంధపు ఆహారం మొదలు పెట్టాలని. బిడ్డ పెరుగుదలకు అనుగుణంగా ఆహార పరిమాణాన్ని పెంచుతూ బిడ్డలకు ఇవ్వడం ద్వారా పిల్లల్లో లోప పోషణ రాకుండా నివారించవచ్చు అని వివరించారు. మనకు అందుబాటులో దొరికే కూరగాయలు ఆకుకూరలు పండ్లు దుంపలు, పప్పు ధాన్యాలు చిరుధాన్యాలు వంటి వాటిని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలి ముఖ్యంగా మునగాకుల ఎక్కువ పోషకాలు ఉన్నందువలన వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని కాల్షియం ఐరన్ విటమిన్స్ శరీరానికి సమతుల ఆహారాన్ని అందిస్తాయని కచ్చితంగా ఈ ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా పిల్లలు అభివృద్ధి అవుతారని తెలియజేశారు. అందరి చేత హ్యాండ్ వాష్ కార్యక్రమం చేయించారు.ఈ కార్యక్రమానికి ఎ ఎన్ ఎం సామమ్మ,అంగన్వాడీ టీచర్లు , లక్ష్మీదేవి, లలితమ్మ, ఆశా వర్కర్లు జయమ్మ, మంగమ్మ, గరవేతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైల దేవస్థానం, అక్టోబర్ 08(నంది పత్రిక)** లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (08.10.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహర చవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయిఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.



## లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.
### ఎస్ ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్ పై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం



**నందికొట్కూరు. అక్టోబర్ 08 . (నంది పత్రిక ):**కలుషిత నీరు తాగి రోగాల భారినపడితే ఎవరు బాద్యులనీ, సమ్మర్ స్టోరేజ్ ను శుభ్రం కూడా చేయలేరా, చేత గాకపోతే తప్పుకోండి, పనిచేసే వారు వస్తారు అంటూ సంబంధిత కాంట్రాక్టరుపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మా పురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిశీలించారు.ఈ సందరరేగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పగిడ్యాల మండలం, జూపాడుబంగ్లా మండలం గ్రామాలకు, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టి ఈ రెండు మండలాల ప్రజలకు అంకితం చేస్తే ప్రజలకు మంచినీళ్లు సదుపాయం కల్పించకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ స్టోరేజ్ ట్యాంక్ శుభ్రంగా లేకుండా వాటర్ సరిగా ఫిల్టర్ చేయకుండా పంపిణీ చేస్తే ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. కాంట్రాక్టర్ తో చర్చించి నీటిని సరిగ్గా శుద్ధి చేసి ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడగ జంగం సిరిగిరి సుజాత, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎంపీ వెంట పాల్గొన్నారు.

## శ్రీ మంజీరా హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ శర్మ..





**కర్నూలు నంది పత్రిక.....** కర్నూల్ నగరంలోని గాయత్రి ఎస్టేట్ లో మంజీరా హాస్పిటల్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్లు వసీం, విజయలక్ష్మి, సౌజన్య, శ్రీహరి, నెమలి రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ అర్చన మాట్లాడుతూ 24 గంటలు ఆర్థోపెడిక్ సర్వీసెస్లు అన్ని ఎమర్జెన్సీ కేసులు చూడబడతాయన్నారు.అంతేకాకుండా హాస్పిటల్లో ప్రముఖ వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. కావున ప్రజలు మన హాస్పిటల్ కి వచ్చి మంచి వైద్యము ను పొందాలన్నారు. కార్యక్రమంలో ఎండి ప్రసాద్ మాట్లాడుతూ మన హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉందన్నారు ప్రజలు మంజీరా హాస్పిటల్ యొక్క సేవలను ఉపయోగించుకోవాలన్నారు.

## కూటమి నాయకులతో విస్తృత సమీక్షా సమావేశం.



**బేతంచెర్ల అక్టోబర్ 8 ( నంది పత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జీలతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను తమవిగా తీసుకుని,పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రతి ఇంటికి కూటమి పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేర్చే దిశగా, కృషి చేయాలని అన్నారు.అలాగే ఈ నెల 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోది పర్యటించనున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమం విజయ వంతం కావడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య,టిడిపి సీనియర్ నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, పోలూరు విజయ రాఘవ రావు ( రాఘవ రెడ్డి ), పోలూరు శ్రీనివాసరెడ్డి,ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్,సింగిల్ విండో అధ్యక్షులు ఉన్నం చంద్ర శేఖర్, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, జాకిరుల్లా బేగ్,ఉన్నం సుధాకర్,రమేష్, రామ్మూర్తి,బిజెపి నాయకులు మారుతీ శర్మ, నాగమోహన్ రెడ్డి, జనసేన నాయకులు సిహెచ్. మద్దిలేటీ స్వామి,ఎస్సి సెల్ జిల్లా నాయకులు మేకల నాగరాజు, రూబెన్ టిడిపినాయకులు తిరుమలేష్ చౌదరి,మురళీ మోహన్ చౌదరి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు తదితరులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.



## దీపావళికి సెలవు ప్రకటించిన కాలిఫోర్నియా రాష్ట్రం

అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో దీపావళి పండుగకు అరుదైన గౌరవం దక్కింది. వెలుగుల పండుగగా జరుపుకునే దీపావళిని 'రాష్ట్ర ప్రత్యేక దినం'గా అధికారికంగా గుర్తిస్తూ గవర్నర్ గావిన్ న్యూసమ్ కీలక చట్టంపై సంతకం చేశారు. మంగళవారం నాడు ఆయన ఆమోదించిన 'అసెంబ్లీ బిల్ 268' ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై దీపావళి రోజున వేతనంతో కూడిన సెలవును పొందేందుకు అవకాశం లభించింది. ఈ నిర?యంతో కాలిఫోర్నియాలో నివసిస్తున్న సుమారు 10 లక్షల మంది దక్షిణాసియా వాసులు, ముఖ్యంగా ప్రవాస భారతీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త చట్టం కేవలం ఉద్యోగులకే కాకుండా విద్యాసంస్థలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ కళాశాలలు దీపావళి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ చట్టం అనుమతిస్తుంది. అంతేకాకుండా, కమ్యూనిటీ కాలేజీలు, పాఠశాలల్లో పనిచేసే కొందరు ఉద్యోగులకు కూడా వేతనంతో కూడిన సెలవును అందించే వెసులుబాటు కల్పించారు.

# క్యాజువలిటీ కి వచ్చే కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించండి





## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని విభాగాల హెచ్వోడీస్ తో సమీక్ష సమావేశం

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కానారేన్స్ హల్ లో అన్ని విభాగాల తో ఐవిఆర్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హోస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

**ఈ హాస్పిటల్ :** ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ చేయడానికి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. ఒపి మరియు ఐ పి, డిశ్చార్జ్ ఫార్మసీ అన్ని డేటా ఎంట్రీ ప్రాసెస్ ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్ మరియు మానిటరింగ్ చేయాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు.

**పలు విషయాలపై సమీక్ష :** ప్రధానమంత్రి పర్యటనకు సిబ్బంది సిద్ధం గౌరవ ప్రధానమంత్రి వర్యులు ఈ నెల 16 వ తేదీ పర్యటన దృష్ట్యా వైద్య సిబ్బందికి సంబంధించిన మెడికల్ టీంలు సిద్ధంగా ఉండాలని సంబంధించి హెచ్వోడీ లను ఆదేశించారు.ఈనెల 16వ తేదీ వరకు అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల హెచ్వోడీలతో సమీక్షా సమావేశం %--% వైద్య సేవలలో సమయపాలన, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి అని అన్నారు.ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది పేషంట్స్ కు అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హెచ్ఓడీలకు ఆదేశించారు.క్యాజువలిటీ కి వచ్చే కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధించిన హెచ్చోడిలకు ఆదేశించారు.ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ కు వచ్చే పేషెంట్లు ఇమ్మీడియట్ గా అడ్మిషన్ అయ్యేవిధంగా చూసుకోని వారికి ఆయా విభాగాలకు షిఫ్ట్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఆసుపత్రి సడన్ సర్ప్రైజ్ విజిట్ సమయంలో విధుల్లో లేని అసిస్టెంట్ ప్రొఫెసర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.సెక్యూరిటీ మరియు శానిటేషన్

ఆసుపత్రి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని, శానిటేషన్ సిబ్బంది అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ మరియు శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమానికి , డా.వెంకటరమణ, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్, డా.హరిచరణ్, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ 85 వ వర్ధంతి




**కర్నూలు నంది పత్రిక.....**జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన యోధుడు కొమరం భీమ్ అని యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. స్థానిక కర్నూలు నగరం నందలి మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన కొమరంభీమ్ 85 వ వర్ధంతి సందర్భంగా పట్నం రాజేశ్వరి ఆ మహా యోధులు కొమరంభీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో జన్మించిన కొమరంభీమ్ ఆదివాసీల హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన అలుపెరుగని గిరిజన ఉద్యమ నాయకులు అని ఆమె అన్నారు. కొమరంభీమ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే దిశగా యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక పనిచేస్తుందని ఆమె తెలిపారు.

# పిల్లలకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

## - తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 08 (నంది పత్రిక):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని తాసిల్దార్ ధోని ఆల్రౌడే అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ స్వయంగా వంటలను అన్నం, సాంబారు, ఉడికేసిన కోడిగుడ్లు, చిక్కీలను రుచి చూశారు. పాఠశాలలో సుమారు 320 మంది విద్యార్థులు భోజనం చేస్తుండడాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వంటలు శుభ్రంగా, శుచిగా ఉన్నాయని తాసిల్దార్ సంతృప్తిని వ్యక్తం చేశారు. భోజనంలో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యత పాటించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో తాసిల్దార్ వెంట వీఆర్వో సంజీవరెడ్డి, హెడ్మాస్టర్ వెంకటరమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి..

## సహకార సంఘం అధ్యక్షుడు ఎర్రం ప్రతాపరెడ్డి.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 08 (నంది పత్రిక):** ప్రభుత్వము అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని చేసుకోవాలని టిడిపి నాయకులు పెద్దకంబలూరు సహకార సంఘం అధ్యక్షులు ఎర్రం ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చినహామీలను నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాసులు, వెంకట రామయ్య పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ఆర్టీసీ డిపో అధికారుల బదిలీ



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) అక్టోబర్ 8 కుప్పం:** కుప్పం ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న దినేష్ పుంగనూరు డిపో ఇంచార్జ్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. కుప్పం డిపో గ్యారేజ్ ఎం.ఎఫ్ గా పనిచేస్తున్న ప్రేమ్ కుమార్ పులివెందుల డిపో ఇన్చార్జ్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. డిపో ఎంఎఫ్ గా పనిచేస్తున్న విజయ్ కుమార్ కుప్పం డిపో గ్యారేజ్ ఎం.ఎఫ్ గా బాధ్యతలు బుధవారం స్వీకరించారు. వీరిని కుప్పం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కమిటీ సన్మానించింది. ఈ కార్యక్రమంలో జోనల్ కమిటీ సభ్యులు కే దిలీప్ కుమార్, గ్యారేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జయశంకర్, గ్యారేజ్ కార్యదర్శి మొగిలేశ్వరయ్య, డిపో అధ్యక్షులు ఎస్ మునస్వామి, డిపో కార్యదర్శి జయపాల్, ఎల్లు స్వామి, ఎన్ ఆర్ రాజా, ఎం చంద్ర నాయక్, రెడ్డి, మురళి, శరవణ, బ్రహ్మ, గ్యారేజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అరటి సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 08 (నంది పత్రిక):** అరటి సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులపై రైతులకు ఆలమూరు రైతు సేవ కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్తలు మరియు అధికారులు పాల్గొని రైతులకు పలు ముఖ్య అంశాలపై వివరణ ఇచ్చారు. మహానంది సైంటిస్ట్ డాక్టర్ దీప్తి, అరటిలో సాధారణంగా వచ్చే సీకటోక మచ్చతెగులు నివారణ పద్ధతులను వివరించారు. దీంతో పాటు, అరటిలో బంచ్ కవర్స్ వాడకం, ఎరువులు మరియు నీటి యాజమాన్యం వంటి ముఖ్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ మేనేజ్మెంట్ కు చెందిన మోహన్ రెడ్డి అరటి పంటకు సంబంధించిన మార్కెటింగ్ అవకాశాల గురించి రైతులకు తెలియజేశారు. అలాగే, ఆళ్లగడ్డ డివిజన్ ఉద్యాన అధికారి దస్తగిరి, ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల పథకాలు (స్కీమ్స్) మరియు వాటి ఉపయోగాలు, మొక్కల సబ్సిడీలు, ఆర్కెవివై, తేనెటీగల పెంపకం, మష్రూమ్ కల్టివేషన్ (పుట్టగొడుగుల సాగు) వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ దీప్తి, మోహన్ రెడ్డి, ఉద్యాన అధికారి దస్తగిరి, రుద్రవరం వ్యవసాయ అధికారి సుమతి, ఏఈఓ రాజుతో పాటు ఆలమూరు రైతు సేవ కేంద్రం సిబ్బంది శ్రావణి, ఫణిరాజశేఖర్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

## రోడ్డు భద్రతా నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మల్లికార్జున అన్నారు.





**జూపాడుబంగ్లా అక్టోబర్ 8 (నంది పత్రిక)** రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మల్లికార్జున అన్నారు. బుధవారం జడ్పీ హై స్కూల్ నందు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ జాగ్రత్తగా రోడ్డు దాటడం ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం చిన్నతనం నుంచి అలవాటు చేసుకోవాలన్నారు. ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్, మరియు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తన ప్రాణముతో పాటు ఇతరుల ప్రాణాన్ని రక్షించేందుకు రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వాడరాదు. నిర్దిష్ట వేగా పరిమితులను పాటించాలి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలి



**మహానంది అక్టోబర్ 08 (నంది పత్రిక):-** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డీఎన్ ప్రసాద్,వెంకటేశ్వర్లు,మహిళా పోలీస్ స్నేహలత తెలిపారు.నంద్యాల ఏఎస్పీ మందా జావలి ఆదేశాల మేరకు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాల విద్యార్థినులకు శక్తి యాప్, 100,112,1930, వన్ స్టాప్ సెంటర్,సైబర్ నేరాలు గురించి వివరించారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా శక్తి యాప్ ను రూపొందించింది అన్నారు.దీని ద్వారా ఆపద సమయాల్లో ఉన్న వారి లైవ్ లోకేషన్ పోలీసులకు చేరుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ ఫోన్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శక్తి టీం కానిస్టేబుల్ మహమ్మద్ రఫీ,పాఠశాల కరస్పాండెంట్ సిధిన్ సామువెల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి- లింగాల నాగరాజు

**పాములపాడు అక్టోబర్ 8 (నంది పత్రిక)-:** నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్ట కందాల జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనము సాంబారు పరిశీలించి సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ స్కూల్ నందు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 280 మంది పిల్లలు ఉండగా ఈరోజు 206మంది పిల్లల హాజరయ్యారని ఈరోజు మెనూ తెల్లన్నము సాంబారు చిక్కి గుడ్డు ఉండగా గుడ్లు రాకగుడ్డు ఇవ్వలేదని ఆయన అన్నారు. అయితే స్టోర్ అన్నం వండినందుకు అన్నం చితికిపోయి సాంబారు నాణ్యత లేదని ఆయన అన్నారు.సన్న బియ్యం ఎందుకు ఒండలేదని అడగగా టీచర్ సుబ్బయ్య ఇంతకుముందు ఇచ్చినటువంటి బియ్యం అయిపోయిన తర్వాత సన్న బియ్యం ఒండాలని జిల్లా పై అధికారులు మెసేజ్ పెట్టారని టీచర్ సమాధానం ఇచ్చాడు.వెంటనే సన్న బియ్యం వండి పిల్లలకు మంచి భోజనం పెట్టాలని ఆయన అన్నారు. పిల్లల హాజరు శాతం పెరిగేలా చూడాలని ఆయన అన్నారు.ఈ విషయాలపై జిల్లా కలెక్టర్కు వివరిస్తానని సాంబారు నీళ్ల చారు లేకుండా చేయాలని ఆయన హెచ్చరించారు. పై విషయాలపై తొందర్లో కలెక్టర్ ను కలిసి విన్నవిస్తానని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు 205 బూత్ ఇంచార్జి ఎల్ .శివ రాముడు ఎల్. అబ్రహాము ఎల్ .సురేష్ పాల్గొన్నారు



# వరద బాధితులకు సరుకులు పంపిణీ చేసిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 8, నంది న్యూస్:** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డు పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంజరాపోల్ కాలనీలో ఇళ్ళలోకి నీరు ప్రవేశించి తిండిగింజలు, బట్టలు ఇంట్లోని సామానులన్ని తడిసిపోయి నష్టపోయిన పేద కుటుంబాలకు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఆదేశాల మేరకు దాదాపు వెయ్యి రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ సొంత ఖర్చులతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు మా వార్డు లోని పంజరాపోల్ కాలనీ ఆనుకుని ఉన్న ఆవుదూడ వంక విపరీతమైన ప్రవాహం వస్తుందని అటువంటి సమయంలో ఇళ్ళలోకి నీరు ప్రవహించడమే కాకుండా రోడ్లుపైన రెండు మీటర్ల నీరు ప్రవహించి ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి ఉండదని దయచేసి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఆవు దూడ వంకకు సైడ్ గోడ మరియు అమరావతి నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మధుసూదన్ శర్మ, పరుశురాం,జమ్మన్న,తిక్కన్న, నాగేష్, తిరుమల తదితరులు పాల్గొన్నారు..

# ప్రధాన మంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి

## రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్



**కర్నూలు, నంది పత్రిక.....**జిల్లాలో ఈ నెల 16 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్న సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు..గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పరిశీలించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న ప్రధాన మంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితో విజయవంతం చేయాలన్నారు... హెలిప్యాడ్ , సభా ప్రాంగణం, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు...కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పాల్గొన్నారు..



# ఆదోని నుండి అమరావతి వరకు ?

# కోర్టును ఆశ్రయించిన ఎంపీపీ దానమ్మ

## ఈనెల 22న అవిశ్వాస తీర్మానం జరిగేనా?

**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 8,నంది పత్రిక :** ఆదోని మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ ) పంచాయితీ ఆదోని నుండి అమరావతి లో ఉన్న హైకోర్టుకు చేరింది. ఆదోని ఎంపీపీ దానమ్మ పై గత నెల 25వ తేదీన మెజార్టీ ప్రతిపక్ష ఎంపీటీసీలు స్థానిక సబ్ కలెక్టర్కు అవిశ్వాస తీర్మానం లెటర్ ఇవ్వడం జరిగింది.అవిశ్వాస తీర్మానం అనేది ప్రభుత్వానికి సభలో తన బలాన్ని (మెజారిటీని) నిరూపించుకోవాలని సవాలు చేస్తూ, ప్రతిపక్షాలు తీసుకొచ్చే అధికారిక ప్రక్రియ. మొత్తం మండలంలోని 29 ఎంపీటీసీలు ఉండగా అందులో


3 ఎంపీటీసీల స్థానాలకు ఎన్నికలు జరగకపోగా మొత్తం 26 ఎంపిటిసి లకు ఎన్నికలు జరిగాయి. ఇందులో ఇద్దరు ఎంపీటీసీలు చనిపోగా, ఒకరు రాజీనామా చేశారు. మిగిలిన మొత్తం 23 మంది ఎంపీటీసీల్లో 19 మంది ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానానికి సంతకాలతో కూడిన తీర్మానాన్ని సబ్ కలెక్టర్కు అందించడం. దీంతో అయోమయంలో ఉన్న ఎంపీపీ దానమ్మ గత నెల 28వ తేదీన తన అవిశ్వాస తీర్మానంపై అనేక అవకతవకలు ఉన్నాయని ఈనెల 22న జరిగే అవిశ్వాస తీర్మానాన్ని రద్దు చేయాలని హైకోర్టుకు వెళ్లినట్లు తెలుస్తుంది.

కానీ అధికారులు ఈనెల 22వ తారీఖున అవిశ్వాస తీర్మానానికి అన్ని ఏర్పాట్లకు సిద్ధమవుతున్న తరుణంలో దానమ్మ హైకోర్టుకు వెళ్లి షాక్ ఇచ్చిందని చెప్పవచ్చు. కానీ దానమ్మ వేసిన పిటిషన్ లో అవిశ్వాస తీర్మానంలో ఫోర్జరి సంతకాలు చేశారని, అసలైన సభ్యులు చాలామంది రాలేదని ఆమె కోర్టులో విన్నవిచ్చినట్లు తెలుస్తుంది. ఈనెల 22న జరిగే తనపై అవిశ్వాస తీర్మానాన్ని రద్దు చేయాల్సిందిగా కోరినట్లు



సమాచారం.విచారించిన కోర్టు ఈనెల 6న ఎంపీపీ దానమ్మ వాదనను రికార్డు చేసినట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు తెలుస్తుంది. దీంతో ఎంపీపీ దానమ్మ కోర్ట్ మెట్లు ఎక్కడంతో జిల్లా ఉన్నతాధికారులకు, సంబంధిత అధికారులకు నోటీసులు అందినట్లు తెలుస్తుంది. వెంటనే సబ్ కలెక్టర్ స్థానిక ఎంపీడీవోని పిలుచుకొని అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన మండల పరిషత్ వివరాలు కూడా తనకు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తుంది. సంబంధిత ఎంపీడీవో జనార్ధన్ అందుకు సంబంధించిన పూర్తి వివరాలు కూడా అందజేసినట్లు తెలుస్తుంది. ఆదోని నియోజకవర్గం మొత్తం ఆదోని ఎంపీపీ అవిశ్వాస తీర్మానంపై ఎదురుచూస్తున్న క్షణాల్లో ఉన్నట్టుండి కోర్టు వ్యవహారం రావడంతో అందరు ఆశ్చర్యానికి గురయ్యారని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఈనెల 22న ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం నెగ్గి తీరుతామని ప్రతిపక్ష ఎంపీటీసీలు బహిరంగంగా చెప్పుకొస్తున్నారు. ఇదే తరహాలో మున్సిపల్ చైర్మన్ పై కూడా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడం కూడా జరిగింది.ఈనెల 22న అవిశ్వాస తీర్మానం జరుగుతుందా?లేక కోర్టు ఏమైనా స్టే ఇస్తుందా? అన్న ప్రశ్నలకు మాత్రం ఈనెల 22 వరకు వేచి చూడాల్సిందే..

# చిట్టిబొట్ల భరద్వాజ శర్మకు సన్మానం



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 8 :** శ్రీశైలం దేవస్థానానికి సంబంధించి ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎంపికైన బి కోడూరు గ్రామానికి చెందిన డాక్టర్ చిట్టిపొట్ల భరద్వాజ శర్మను బుధవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు సన్మానించారు. కొద్దిరోజుల క్రితమే భరద్వాజ శర్మ సతీ వీడియో గానికి గురయ్యారు. ఇలాంటి సందరరేలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భరద్వాజ శర్మను శ్రీశైలం ట్రస్ట్ బోర్డు కు సభ్యులుగా నియమించారు. ఈ సందరరేగా బి కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలకు చెందిన వివిధ నాయకులు భరద్వాజ శర్మను పూలమాలలతో శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమం సమాఖ్య కార్యదర్శి నగర డోన సుధీర్ తో పాటు ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లి ప్రభాకర్ శర్మ తదితరులు కూడా శర్మను సన్మానించి అభినందించారు తననుట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఎంపిక చేసిన శ్రీశైల ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి భరద్వాజ శర్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్.ఆర్. శంకరన్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయండి.

### కమిషనర్ ఎన్. మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 నంది పత్రిక** ఎస్.ఆర్. శంకరన్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యల పరిష్కారంలో భాగంగా బుధవారం అధికారులతో కలసి జర్నలిస్ట్ కాలనిలో పర్యటించారు. జర్నలిస్ట్ కాలనిలో నెలకొన్న సమస్యలను పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, పాత్రికేయులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్.ఆర్. శంకరన్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని తెలిపారు. పెద్ద కాలువలో ఎక్కువ చెత్త నిలిచిపోవడం వలన ఇబ్బందిగా ఉందని ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈలు రమణ, శిల్ప ,శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



# వినూత్న బోధనా పద్ధతుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి








## ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు మంచి పరిణామం.


### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 08 . (నంది పత్రిక ):** వినూత్న బోధనా పద్ధతుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంతో అవసరమని, ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం మంచి పరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల ఆర్కే ఫంక్షన్ హాల్ లో అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, అపుస్మా చైర్మన్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు .ఈ సందరరేగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను ప్రదానం చేస్తుందని, వాటి ఆధారంగా తీసుకొని ప్రవేట్ స్కూల్లో మంచి బోధన చేసే వారిని కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నిర్వహించిన ఈ అవార్డులు అందించడం మంచి శుభపరిణామం అన్నారు.ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకాలని , జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు . వినూత్న బోధనా పద్ధతులలో , విద్యార్థుల వృద్ధికి అంకితభావం, క్లిష్ట పరిస్థితుల్లోనూ అభ్యాస విజయాలను పెంపొందడంలో , సూర్తీదాయకమైన బోధన వంటి విషయాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అపుస్మా వారి బెస్ట్ టీచర్స్ అవార్డుల ప్రదానోత్సవంలో గుర్తింపు దక్కిందన్నారు . ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలని వాటిని కచ్చితంగా పరిష్కరిస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.అనంతరం అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు లోగోను ఆవిష్కరించారు అలాగే బెస్ట్ టీచర్స్ అవార్డు పొందిన వారిని మేమేంటోతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో అపుస్మా స్టేట్ ప్రెసిడెంట్ తులసి విషు? ప్రసాద్ , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , అపుస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ %ఽ% శాంతినికేతన్ స్కూల్స్ అధినేత సుధాకర్ , శ్రీరామకృష? విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి రామకృషా?రెడ్డి , గురు రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత దస్తగిరి రెడ్డి , రావుస్ విద్యాసంస్థల అధినేత అప్పారావు , కేశవరెడ్డి విద్యా సంస్థల అధినేత నాగిరెడ్డి కేశవరెడ్డి , వెంకటస్వామి , వికాస్ వలి , ఇషాక్ వలి , హుస్సేన్ భాష , ఉత్తేజ్ కుమార్ , హుస్సేన్ వలి , మోహిన్, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సన్మానం చేశారు.



## రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి...

### బాచేపల్లి గ్రామంలో రైతు సదస్సు..



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం లోని బాచేపల్లి గ్రామంలో మంగళవారం భూసార పరిరక్షణపై ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. వినూత్న ఆగ్రోటెక్ డీజీఎం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు భూసార పరిరక్షణ కోసం పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఒకే పంట కాకుండా మార్చి, మార్చి పంటలు వేయడం ద్వారా భూసార సంరక్షణ, అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, సీనియర్ ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ రాజేష్, అభివృద్ధి అధికారి చిన్న ఓబయ్య, ఎండి ఈ ఓబయ్య, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్ , వెంగన్న గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.



# లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.







## ఎస్ ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్ పై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం

**నందికొట్కూరు అక్టోబర్ 8(నంది పత్రిక)** సమ్మర్ స్టోరేజ్ నందు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కలుషిత నీరు ప్రజలు తాగుతున్నారని ఫిర్యాదు చేస్తున్నారని, వ్యాధుల భారినపడితే ఎవరు బాధ్యులనీ, సమ్మర్ స్టోరేజ్ ను శుభ్రం కూడా చేయలేరా, చేత గాకపోతే తప్పుకోండి, పనిచేసే వారు వస్తారు అంటూ సంబంధిత కాంట్రాక్టరుపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిశీలించారు. ఈ సందరరేగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ లక్ష్మపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పగిడ్యాల మండలం, జూపాడుబంగ్లా మండలం గ్రామాలకు, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టి ఈ రెండు మండలాల ప్రజలకు అంకితం చేస్తే ప్రజలకు మంచినీళ్లు సదుపాయం కల్పించకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ స్టోరేజ్ ట్యాంక్ శుభ్రంగా లేకుండా వాటర్ సరిగా ఫిల్టర్ చేయకుండా పంపిణీ చేస్తే ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. కాంట్రాక్టర్ తో చర్చించి నీటిని సరిగ్గా శుద్ధి చేసి ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగేంద్ర, గ్రామ సర్పంచ్ బుడగ జంగం సిరిగిరి సుజాత, గ్రామ టిడిపి నాయకులు సురేష్ రెడ్డి, మహమ్మద్ బాషా, కుమ్మరి లక్ష్మన్న, ఇమ్రాన్ బాషా,మద్దిలేటి గౌడ్,రాఘవయ్య, శేఖర్, బలరాం, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

## ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ఆవిష్కరణ





**గోపవరం అక్టోబర్ 8 (నంది పత్రిక):** కూటమి ప్రభుత్వ పాలనలో అన్యాయానికి గురవుతున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు, సామాన్య ప్రజల కోసం వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన "వైయస్సార్సీపీ డిజిటల్ బుక్" కార్యక్రమాన్ని గోపవరం మండలం పి.పి.కుంట గ్రామంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తల సమక్షంలో క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందరరేగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గడచిన 15 నెలలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్సీపీ పాలనలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తోందని అన్నారు. సోషల్ మీడియాలో విమర్శించిన వారినీ వదిలిపెట్టకుండా వారిపై కూడా అక్రమ కేసులు నమోదు చేస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంచిపారేస్తున్నారని పేర్కొన్నారు. కోర్టులు పలుమార్లు ఈ కూటమి ప్రభుత్వ చర్యలపై అక్షింతలు వేస్తున్నా వారికి బుద్ధిరావడం లేదన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్తులో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడ ఉన్నా వారిని చట్టం ముందు నిలబెడతామని తెలిపారు. ఎవరికైనా అన్యాయం జరిగినట్లయితే "డి బి. డబ్ల్యూవైఎస్ ర్ సి పి. కామ్ " వెబ్‌సైట్ ద్వారా లేదా 040-49171718 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వైయస్సార్సీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు, కార్యకర్తలకు జరిగిన అన్యాయాలపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్లు, సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రవి చంద్రారెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు వేణుగోపాల్ రెడ్డి, హరిక ృష? రెడ్డి, పుల్లయ్య, వెంకట సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సుబ్బు తిరుపాల్ రెడ్డి, సర్పంచులు నాగేంద్ర, వెంకటేష్, మురళి, శివారెడ్డి, శివ, నాగరాజు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన...

# అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి ఐపియస్





### ఏర్పాట్లను డ్రోన్ కెమెరా , రూట్ మ్యాప్ తో పరిశీలన చేసిన ...

### అడిషనల్ డిజి , ఐజి, డిఐజిలు, ఎస్పీలు.

**కర్నూలు నంది పత్రిక......** ఈ నెల 16 వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి ఐపియస్ పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలని ఆయా పోలీసు అధికారులకు సూచించారు. ఈ సంధర్భంగా బుధవారం మోదీ పర్యటన ఏర్పాట్ల పై కర్నూలు , ఓర్వకల్లు ఎయిర్ పోర్టు దగ్గర ఉన్న ఏరో వన్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి మొదటగా గూగుల్ రూట్ మ్యాప్ ను పరిశీలించారు. రూట్ మ్యాప్ ను పరిశీలిస్తూ ఓర్వకల్లు మండలం, నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ , తదితర ప్రదేశాల గురించి పర్యటన వివరాలను కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లను అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలు , హెలిప్యాడ్, బహిరంగ సభ, వాహనాల డైవర్షన్స్ ల తదితర విషయాల గురించి అడిషనల్ డిజి, ఐజి, డిఐజిలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వివరించారు.ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అడిషనల్ డిజి ఆదేశించారు.అడిషనల్ డిజి మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ...కానిస్టేబుల్ స్థాయి నుండి ఆ పై స్థాయి అధికారులను మాత్రమే ప్రధాని పర్యటన బందోబస్తు విధులకు కేటాయించాలన్నారు. విధులు కేటాయించిన పోలీసు అధికారులు మానిటరింగ్ చేస్తూ ఉండాలన్నారు.పూర్తి భాద్యత వహించాలన్నారు. అనంతరం ఓర్వకల్లు నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో పర్యటించారు. భద్రత ఏర్పాట్ల ను డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలన చేశారు. ఈ సమావేశంలో ఐజి శ్రీకాంత్ , డిఐజిలు కోయప్రవీణ్, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి , ఎస్పీలు విక్రాంత్ పాటిల్ , షెల్కే నచికేత్ విశ్వనాథ్, క ృష?కాంత్ , మణికంఠ చందవోలు , దేవరాజ్, ధీరజ్ కునుబిల్లి, దీపికాపాటిల్, ట్రైనీ ఐపియస్ లు, అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిఎస్పీలు, ఇంటెలిజెన్స్ అధికారులు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# పీఎం మత్స్య సంపద యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: అక్టోబర్ 8, నంది పత్రిక** పీఎం మత్స్య సంపద యోజన పథకానికి విరివిగా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు బుధవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన పీ.ఎం.ఎం.ఎస్.వై పథకం అమలుపై జిల్లా స్థాయి సమావేశాన్ని సంబంధిత కమిటీ సభ్యులతో నిర్వహించి సమీక్షించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పి.ఎం మత్స్య సంపద యోజన పథకం ద్వారా వివిధ సబ్సిడీ రుణాలను పొంది లబ్ధిదారులు ఆర్థికంగా అభివ ృద్ధి చెందాలన్నారు. పీఎంఎంఎస్ వై పథకం ద్వారా రుణాన్ని పొందే జనరల్ కేటగిరీ లబ్ధిదారులు 50% బ్యాంకు రుణం, 40% సబ్సిడీ, 10% లబ్ధిదారుడు వాటాగా చెల్లించాల్సి ఉంటుందని, అలాగే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు 30% బ్యాంకు రుణం, 60 శాతం సబ్సిడీ, 10% లబ్ధిదారులు వాటాగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈరోజు నిర్వహించిన సమావేశంలో 12 పథకాలకు సంబంధించి అందిన 110 దరఖాస్తులలో, పది పథకాలకు సంబంధించి 100 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు. వీటిలో సీవీడ్ కల్చర్ సాగుకు యూనిట్ ధర రూ.15 వేలు కాగా ఒక వెయ్యి యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 42 మంది దరఖాస్తు చేసుకోగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐస్ బాక్స్‌తో మోటార్ సైకిళ్ళు యూనిట్ ధర రూ.75 వేలు కాగా 6 యూనిట్లు అందుబాటులో ఉండగా 17 దరఖాస్తులు అందాయని అర్హత కలిగిన 6 మందికి మంజూరు చేయడం జరిగింది అన్నారు. చేపల అమ్మకం కోసం ఇ-రిక్షాలు సహా ఐస్ బాక్స్‌తో కూడిన మూడు చక్రాల వాహనం యూనిట్ ధర రూ.3 లక్షలు కాగా 16 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని అందిన ఐదు దరఖాస్తులను మంజూరు చేయడం జరిగిందన్నారు. సాంప్రదాయ మత్స్యకారులకు పడవలు, వలలు యూనిట్ ధర రూ.5 లక్షలు కాగా 80 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు చేస్తున్న 13 మందికి మంజూరు చేయడం జరిగింది అన్నారు. చేపల కియోస్క్‌లు నిర్మాణాల యూనిట్ ధర రూ.10 లక్షలు కాగా 23 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని వీటి ఏర్పాటుకు అందిన ఏడు దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు. ఇన్సులేటెడ్ వాహనాలు యూనిట్ ధర రూ.20 లక్షలు కాగా 4 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని వచ్చిన దరఖాస్తులలో నాలుగు దరఖాస్తులను ఆమోదించడం జరిగిందన్నారు. లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్స్ - స్టేషనరీ/కంటైనర్ / మొబైల్ యూనిట్ ధర రూ.20 లక్షలు కాగా ఐదు యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, అందిన ఏడు దరఖాస్తుల్లో ఐదింటిని ఆమోదించడం జరిగిందన్నారు. ఫిష్ వాల్యూ యాడ్ ఎంటర్‌ప్రైజెస్ యూనిట్ ధర రూ.50 లక్షలు కాగా నాలుగు యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, అందిన ఒక్క దరఖాస్తును ఆమోదించడం జరిగిందన్నారు. లార్జ్ ఆర్ ఏ ఎస్ - రీ-సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్ స్థాపన యూనిట్ ధర రూ.50 లక్షలు కాగా, మూడు యూనిట్లు అందుబాటులో ఉన్నాయని అందిన ఒక్క దరఖాస్తును ఆమోదించడం జరిగిందన్నారు

. ఫిష్ రిటైల్ హబ్ నిర్మాణం యూనిట్ ధర ఒక కోటి రూపాయలు కాగా అందుబాటులో నాలుగు యూనిట్లు ఉన్నాయని యూనిట్ స్థాపనకు అందిన ఒక దరఖాస్తును ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ మరియు అప్పుడ జిల్లా నోడల్ అధికారి పి.సురేష్, జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఏ.నాగరాజు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఫిషరీష్ ఏడీలు, ఎఫ్డివోలు, ఆక్వా రైతుల ప్రతినిధి వాతాడి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంచి జీవనశైలి వల్ల మానసిక వికాసం

**శిరివెళ్ల :(నంది పత్రిక)** ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన మంచి అలవాట్లతో జీవనశైలి కొనసాగిస్తే మానసిక వికాసం సిద్ధిస్తుందని బాలికా శిశు సంరక్షణ జిల్లా అధికారిని సువర్చల పిలుపునిచ్చారు. ప్రపంచ మెంటల్ హెల్త్ దినోత్సవం సందరరేగా స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యా వసతి గ ృహంలో విద్యార్థిని లకు మానసిక వికాసం గురించి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా అధికారిని మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం క్రమశిక్షణ గల జీవనశైలి క్రమం తప్పని వ్యాయామం కారణంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉంటారని తద్వారా మానసికంగా సైతం దృఢంగా ఉంటారని అన్నారు. శుభ్రత లేని ఆహారం వ్యాయామం లేని జీవనశైలి అతిగా ఆలోచించడం వంటి కారణాల రిత్యా మానసికంగా ఆరోగ్యపరంగా నష్టపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజీ స్పెషలిస్ట్ విజయ్, కస్తూరిబా పాఠశాల ఎస్ ఓ, డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# నేడు హుండీ లెక్కింపు

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి ఆలయం లో గురువారం హుండి లెక్కింపు చేపడుతున్నట్లు ఆలయ ఈఓ రామలింగారెడ్డి బుధవారం తెలిపారు. గడిచిన నాలుగునెలలుగా ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు వేసిన వీరాలలను లెక్కించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం దేవాదాయ శాఖ అధికారులు, పోలీసులు, ఆలయ ఈఓ, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతుందని వెల్లడించారు. హుండి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన దలచే ఆశక్తిగల భక్తులు పాల్గొనవచ్చునని పేర్కొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు మాజీ న్యాయమూర్తి దంపతులు



**బనగానపల్లె అక్టోబర్ 8 నందిపత్రిక** హైకోర్టు మాజీ న్యాయమూర్తి శేషశయనారెడ్డి దంపతులు బుధవారం సొంత గ్రామమైన టంగుటూరు చేరుకొని గ్రామ దేవత పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు.వీరి సతీమణి జస్టిస్ ప్రవీణ ప్రస్తుత తెలంగాణ మానవహక్కుల సంఘం సభ్యులుగా ఉన్నారు. బుధవారం వీరు టంగుటూరు పెద్దమ్మతల్లి ఆలయం చేరుకోగానే అక్కడి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు రామ గంగిరెడ్డి వారికీ స్వాగతం పలికి వారిచే అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేయించారు. అనంతర అక్కడి ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఆతిధ్యాన్ని స్వీకరించారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై కోర్టులో దాడిని ఖండిస్తున్నాం

### పిడిఎస్యు జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి



**నందికొట్కూరు అక్టోబర్ 8( నంది పత్రిక)** భారతదేశపు న్యాయవ్యవస్థలో అత్యున్నత పదవి అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై లాయర్ చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నించడం చాలా దారుణం అని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి అన్నారు. బుధవారం నాడు స్థానిక శ్రీ నంది జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా పి.మర్రిస్వామి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలు ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న కుల వివక్షత వెంటాడుతూ ఉంటుంది అనటానికి సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై లాయర్ ప్రత్యక్షంగా తన చెప్పుతో దాడి చేయాలని ప్రయత్నించటం ఆనాగరికత,చదువుకున్న నిరక్షరాస్యుడు ఇంతటి అఘాయిత్యానికి పాల్పడటం దుర్మార్గమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ దాడి రాజ్యాంగం మీద,భారత పార్లమెంట్ మీద,భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మీద, ప్రజాస్వామ్యం మీద దాడిగా పరిగణించి,ఆ లాయర్ పై దేశద్రోహం కేసు పెట్టి బహిరంగంగా ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే ఇలా జరిగితే, సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు . మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తూ వచ్చారని, ఇప్పుడు బహిరంగంగా సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి పాల్పడడం రాజ్యాంగానికి,దేశ ప్రజలకు అవమానమని మండిపడ్డారు. సిజెఐ పై దాడిని ఒక వ్యక్తి చేసిన దాడిగా చూడకూడదని బిజెపి సంఘపరివార శక్తులు సమాజంలో నింపుతున్న మతోన్మాద విష బీజాల ఫలితమేనన్నారు. జస్టిస్ బిఆర్ గవాయి తల్లిని ఐదు రోజుల క్రిందట ఆర్ఎస్ఎస్ సభలకు పిలిచిన ఆమెని రాకరించారని ఆ ద్వేషంతోనే దాడికి పాల్పడ్డారని తెలియజేశారు.ఇలాంటి సంఘటనలు మళ్లీ జరిగితే విద్యార్థులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు జేబీవుల్ల, డివిజన్ సహాయ కార్యదర్శులు శివ,ఖలీల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అహోబిలం లో కొత్త కేశఖండన శాల



**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 8, నంది పత్రిక** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ సమీపంలో కొత్త కేశఖండన శాలను బుధవారం అహోబిలం మఠం 46వ పిఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథ యతింద్ర మహాదేశికన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీలక్ష్మి నరసింహాస్వామి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు అధికసంఖ్యలో వస్తున్నా రన్నారు. భక్తుల సౌకర్యం కోసం వందమంది ఒకేసారి కేశఖండన చేయించుకునే విధంగా సదుపాయం కల్పించామని అన్నారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక స్నానపు గదులు ఏర్పాటు చేశామని తెలిపారు. అహోబిలం క్షేత్రం మరింత అభివ ృద్ధి చెందాలని ఆయన ఆకాక్షించారు.

## రంగాపురంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు.

### పౌష్టికాహారం, పరిశుభ్రతపై అవగాహన.



**కేసముద్రం, అక్టోబర్ 08(నంది పత్రిక):** ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ (పోషణ మాసం)కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం మండలం, పెనుగొండ సెక్టార్ లోని రంగాపురం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా రంగాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి అంగన్ వాడీ సూపర్ వైజర్ ఆర్.విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు, బాలికలు, గరిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అంగన్ వాడీ టీచర్లు వారికి సలహాలు, సూచనలు అందజేయాలని తెలిపారు. నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలని, తల్లులు, బాలింతలు, గరిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూపర్ వైజర్ ఆర్.విజయ సూచించారు. ఈ సందరరేగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు, ఆకు కూరలు, పప్పు దినుసుల ప్రదర్శన ఏర్పాటుచేసి పౌష్టికాహారంపై తల్లులు, గరిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కన్న జయమ్మ, ఎల్.ధనలక్ష్మి, ఎం.క్రాంతి, పి.పద్మజ తో పాటు పలువురు ఆయాలు, చిన్నారుల తల్లులు, గరిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.



# యువ సంకల్ప్ లఘుచిత్రాలు పోటీకి గడువు పెంపును సద్వినియోగం చేసుకోండి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో: అక్టోబర్ 8, నంది పత్రిక** "ఆంధ్ర యువ సంకల్ప్ 2025– అంబాసిడర్" డిజిటల్ మారథాన్ కార్యక్రమంలో "యువ సంకల్ప్" లఘు చిత్రాల పోటీకి గడువు పెంపును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు "ఆంధ్ర యువ సంకల్ప్ 2%ఖ%25– అంబాసిడర్" డిజిటల్ మారథాన్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువతను భాగస్వామ్యము చేస్తూ వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా సామాజిక బాధ్యత, కుటుంబ సంబంధాలు, ఆరోగ్యకరమైన జీవనం, డిజిటల్ ఆవిష్కరణలు, కృత్రిమ మేధా విజ్ఞానాన్ని ప్రోత్సహించడానికి ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల ఈవెంట్స్ ను థీమ్ తీసుకొని విద్యార్థులు, యువత 120 సెకండ్లు (రెండు నిమిషాలు) నిడివి కలిగిన వీడియో/పార్ట్ లను వారి సొంత సోషల్ మీడియాలో హేష్ ట్యాగులతో పోస్ట్ చేయాలని సూచించారు. తొలుత %ఙఙఙ.ఖఅస్త్రతీఖఎబఙుఖఅఙ్రశ్రీజూ.ఙశీఎ% వెబ్ సైట్ లో రిజిస్టర్ కావాలన్నారు. "యువ సంకల్ప్" లఘు చిత్రాల పోటీలలో గెలుపొందిన తొమ్మిది మంది విజేతలను ఎంపిక చేసి ఆంధ్ర యువ సంకల్ప్ 2%ఎ%25 అంబాసిడర్ గా సత్కరించడంతోపాటు మొదటి బహుమతిగా ఒక లక్ష, ద్వితీయ బహుమతిగా 75 వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 50వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో చివర తేదీగా ప్రకటించిన సెప్టెంబర్ 30వ తేదీ గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లాలోని యువతను, అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ కు సూచించడం జరిగింది. ఏదైనా సందేహాలు ఉంటే సెట్వెల్ కార్యాలయం సూపరింటెండెంట్ జాన్ కెనడి సెల్ నెంబర్ ..7075230609 నందు సంప్రదించాలి.

# కీటక జనిత వ్యాధులకు దూరంగా ఉండండి..

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆర్ వెంకటరమణ.




**నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో అక్టోబర్ 09:–** కీటక జనిత వ్యాధులకు దూరంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆర్ వెంకటరమణ అన్నారు. బుధవారం నంద్యాల పట్టణ ములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాంధీ నగర్ మీటింగు హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆర్ వెంకటరమణ ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం పై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు దోమకాటు వల్ల వస్తుందని,గ్రామ పట్టణ ప్రాంతాల్లో దోమకాటుకు ప్రజలు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, జ్వరాలపై అవగాహన కల్పిస్తూ వ్యాధి లక్షణాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు.గ్రామాలలో పట్టణలలో దోమలపై అవగాహన కల్పించాలని.దోమలవల్ల కాటు వల్ల జరిగే ప్రాణాహాని గురించి ప్రజలుకు అవగాహన మరియు ప్రతి శుక్రవారం ప్రజలు ఫ్రై డే డ్రై డే పై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.నిరంజన్, మలేరియా అధికారి సి చంద్రశేఖర్,సహాయ జిల్లా అధికారి కె సత్యనారాయణ, మలేరియా ఆఫీసు సిబ్బంది జిల్లా లోని సబ్ యూనిట్ అధికారులు సూపర్ వైజర్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలి.

## పిక్కిలి వెంకటేశ్వర్లు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు



**నందికొట్కూరు అక్టోబర్ 8( నంది పత్రిక)** ఖరీఫ్ సీజన్లో రైతులు అతివృష్టి అనావృష్టిని తట్టుకొని అధిక పెట్టుబడులతో మొక్కజొన్న పండించిన రైతన్నలకు ప్రభుత్వమే బాసటగా నిలుస్తూ క్వింటాం 3500 ప్రకటించి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసే ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా పార్టీ నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నందికొట్కూరు పట్టణ సమీపంలోని జీవన్ జ్యోతి స్కూల్ ఎదురుగా పరిసరాల మైదానంలో రైతులు ఆరబోసుకున్న మొక్కజొన్న పంటను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్న వ్యాపారస్తుల కొనుగోలు ధర మరియు పెట్టిన ఖర్చులు వచ్చే లాభాలను ఆరా తీశారు. ఖర్చు అధికంగా పెట్టి పంటను పండించామని, కానీ వ్యాపారస్తులు 2000 ధరతో క్వింటం కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. అనంతరం సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ జిల్లా పార్టీ నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలను పండించిన రైతన్నల వద్ద నుంచి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వార కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్లే దళారుల చేతుల్లో రైతన్నలు మోసపోతున్నారని ఆరోపించారు. రైతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా మండల కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. లేనిపక్షములో రైతన్నలతో కలిసి ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు చెరుకు చెర్ల గాబ్రియల్, మండల కార్యదర్శి కాటేపోగు స్వామన్న, రైతు నాయకులు గుజ్జుల కృష?, తిక్క స్వామి, రైతులు మల్యాల లక్ష్మన్న, లింగన్న, అన్వర్ భాష, కరీం, శేషన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైనా ఆయుధాల్లో డొల్లతనం... నమ్మదగినవి కావా?

చైనా తయారుచేస్తున్న సైనిక ఆయుధాల నాణ్యతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అత్యాధునిక డిజైన్లతో ఆకట్టుకుంటున్నప్పటికీ, వాటిలో నాసిరకం పరికరాలు వాడుతుండటంతో క్షేత్రస్థాయిలో అవి విఫలమవుతున్నాయని, చివరికి ప్రాణాలు తీస్తున్నాయని ఓ నివేదిక వెల్లడించింది. దీనికి ఉదాహరణగా ఈ ఏడాది జూలైలో బంగ్లాదేశ్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదాన్ని పేర్కొంది. చైనా నుంచి కొనుగోలు చేసిన ఎఫ్–7 శిక్షణ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపంతో రాజధాని ఢాకాలోని ఒక పాఠశాలపై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో డజన్ల కొద్దీ ప్రజలు మరణించగా, ఎందరో గాయపడ్డారు. ఈ విషాదం చైనా ఆయుధాల విశ్వసనీయతపై పెను ప్రశ్నలు రేకెత్తించింది. ఉగాండాకు చెందిన 'డైలీ మానిటర్' అనే పత్రిక ప్రచురించిన నివేదిక ప్రకారం, చైనా సైనిక సాంకేతికత ఎక్కువగా అమెరికా వంటి దేశాల నుంచి రివర్స్ ఇంజినీరింగ్ పద్ధతిలో కాపీ కొట్టిందే. బయటకు ఆధునికంగా కనిపించేలా డిజైన్లు రూపొందిస్తున్నా, ఖర్చు తగ్గించుకునేందుకు వాటిలో పాతకాలపు, తక్కువ సామర్థ్యం గల ఇంజిన్లు, విడిభాగాలను అమర్చుతోందని ఆరోపించింది. దీంతో కాగితంపై శక్తిమంతంగా కనిపించే ఈ ఆయుధాలు, అసలైన యుద్ధ క్షేత్రంలో మాత్రం ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని నివేదిక స్పష్టం చేసింది. చైనా ఆయుధాల లోపాలపై బంగ్లాదేశ్ చాలాకాలంగా ఫిర్యాదు చేస్తోంది. చైనా నుంచి పెద్ద ఎత్తున యుద్ధ నౌకలు, గస్తీ పడవలు, యుద్ధ విమానాలు కొనుగోలు చేసిన బంగ్లాదేశ్, వాటిలో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, విడిభాగాలు లోపభూయిష్టంగా ఉంటున్నాయని అధికారికంగా చైనాకు తెలియజేసింది.

# రేపు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పర్యటన విజయవంతం చేయండి

## నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్



**అమరాపురం నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 08:** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ స్మృతి వనం నందు 17 లక్షల నిధుల మంజూరు తో ప్రహరీ గోడ మరియు భవన నిర్మాణ భూమి పూజ మరియు అమరాపురం బస్టాండ్ ఆవరణం నందు 50 లక్షల నిధులు మంజూరు తో సిసి రోడ్డు భూమి పూజ కార్యక్రమం కార్యక్రమానికి ముఖ్య అతిథులు హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరవుతున్నట్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ నాయక్ కుల సంఘాలు, దళిత అనుబంధ సంఘాల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సూపర్ జీఎస్టీపై అవగాహన అవసరం

## గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి



**మహానంది అక్టోబర్ 08 (నంది పత్రిక):–** ఎన్డీఏ ప్రభుత్వం తగ్గించిన సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం ఆర్.ఎస్ గాజులపల్లె గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం సర్పంచ్ షేక్ అస్లాం భాషా ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం ర్యాలీ నిర్వహించి ఇంటింటికి కరపత్రాలను పంపించేశారు.ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్' పథకాల మాదిరిగానే ఈ 'సూపర్ జీఎస్టీ' కూడా ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసర సరుకులపై కూటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి ప్రజలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టర్లు, విడిభాగాలకు, పంట రక్షణ, పోషణకు సంబంధించిన ఉపకరణాలకు,అత్యాధునిక వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసినందున సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని మాట్లాడుతూ ఇచ్చిన మాటను తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పథకాలన్నిటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ,తాజాగా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15000 రూ చొప్పున ఒక్కొక్కరి అకౌంట్లో వేయడం జరిగిందన్నారు,గ్రామాభివృద్ధిపై ప్రభుత్వం పెద్ద ఎత్తున చొరవ తీసుకొని అభివృద్ధి పదం వైపు నడుపుతుంది అన్నారు.సర్పంచ్ అస్లాం భాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఏవైతే హామీలు ఇచ్చామో వాటన్నిటిని నెరవేర్చుకుంటూ,సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టి – సూపర్ సేవింగ్స్ గురించి వివరిస్తూ పేద, మధ్యతరగతి వారికి ఎంతగానో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, కూటమి నాయకులు,పొదుపు మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రేపు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పర్యటన విజయవంతం చేయండి -మండల తెదేపాశ్రేణులు



**అమరాపురం నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 08:** మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ స్మృతి వనం నందు 17 లక్షల నిధుల మంజూరు తో ప్రహరీ గోడ మరియు భవన నిర్మాణ భూమి పూజ మరియు అమరాపురం బస్టాండ్ ఆవరణం నందు 50 లక్షల నిధులు మంజూరు తో సిసి రోడ్డు భూమి పూజ కార్యక్రమం కార్యక్రమానికి ముఖ్య అతిథులు హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరవుతున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఈ కృష?మూర్తి మరియు మాజీ జడ్పిటిసి కే నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం బస్టాండ్ నందు భూమి పూజ శిలాఫలకం ఏర్పాటు చేసే స్థలం మరియు అంబేద్కర్ శృతి వనం స్థల పరిశీలన చేశారు. వారు మాట్లాడుతూ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, అనుబంధ నాయక్ కుల సంఘాలు, దళిత అనుబంధ సంఘాల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి స్వారక్క నరసింహా మూర్తి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వ్యాపారవేత్త, మారుతీ ప్రసాద్, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, డైరెక్టర్ దాదు, డీలర్ నాగరాజు, రఘు, డీలర్ సంఘం అధ్యక్షుడు, బంగారుపాళ్యం తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ పై దాడి పట్ల ఆళ్లగడ్డ లో నిరసన

## డ్రైవర్లు విధులకు బహిష్కరణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8,నంది పత్రిక** కడప జిల్లా దువ్వూరు వద్ద ఆర్టీసీ హైయర్ బస్సు డ్రైవర్ పై జరిగిన దాడికి నిరసనగా బుధవారం ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో హైయర్ బస్సు డ్రైవర్లు విధులను బహిష్కరించి, సి ఐ టి యు కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రైవర్లు పెద్ద ఎత్తున నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్ టి సి హైయర్ బస్సు డ్రైవర్ పై దాడి చేయడం దారుణం అన్నారు. డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులపై నాన్ బెయిలబుల్ కేసులను నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# బాణాసంచా ప్రమాదాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**రెవిన్యూ, పోలీసు, ఫైర్, తదితర శాఖల అధికారులతో తనిఖీ బృందాలను ఏర్పాటుచేసి బాణాసంచా అనధికార, తయారీ,నిల్వ, అమ్మకం, భద్రతా చర్యలపై ప్రత్యేక నిఘా పెట్టాలి జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలికాన్ఫరెన్స్**



**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 8 నంది పత్రిక** జిల్లాలో ఎటువంటి బాణాసంచా ప్రమాదాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లాలో బాణాసంచా ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు, బాణాసంచా అనధికార తయారీ, నిల్వలు, అమ్మకాల నియంత్రణపై బుధవారం సాయంత్రం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ లతో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా బాణాసంచా ప్రమాదాలు జరగకుండా రెవిన్యూ, పోలీసు, ఫైర్, తదితర శాఖల అధికారులతో తనిఖీ బృందాలను ఏర్పాటుచేసి, జిల్లాలో లైసెన్స్ కలిగిన బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాల షాపులను తనిఖీ చేసి, అక్కడ భద్రతా ఏర్పాట్లు, పరిసరాలలో నివాసిత గృహాలను పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. అనధికార బాణాసంచా తయారీ, నిల్వలు, అమ్మకాలపై నిఘా పెట్టి వాటిని నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉండే అగ్ని, షార్ట్ సర్క్యూట్ వంటివి జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను దుకాణాదారులకు తెలియజేసి, వాటిని వారు ఏర్పాటుచేసుకునేలా చూడాలన్నారు. బాణాసంచా అమ్మే షాపులకు తాత్కాలిక లైసెన్స్ లు జారీ సమయంలో ఆయా షాపుల షాపు యజమానులు షాపుల వద్ద ప్రమాద నివారణకు ఖచ్చితంగా చర్యలు తీసుకునేలా చూడాలని, సదరు షాపుల వద్ద ప్రమాదాల నివారణకు ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ దీపావళి పండుగ జరుపుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి ఏలూరు జిల్లాకు రవాణా అయ్యే బాణాసంచా పై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజా రవాణా వాహనాలలో బాణాసంచా తరలించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ., ప్రైవేట్ రవాణా వాహనాలను చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించాలని, అనధికారికంగా బాణాసంచా రవాణా చేసేవారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ గతంలో ఊరు శివారు ప్రాంతంలో బాణాసంచా తయారీకి అనుమతులు ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం ఆయా ప్రాంతాలలో నివాసిత గృహాలు వచ్చివుంటాయని , అటువంటి సమయంలో బాణాసంచా తయారీ కేంద్రాలను ఆ నివాసిత ప్రాంతాల నుండి తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకం ప్రదేశాలలో ఆకస్మిక ప్రమాదాల సమయంలో భద్రతకు నీరు, ఇసుక వంటివి అందుబాటులో ఉండేలా వారికి తెలియజేయాలన్నారు. బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలు ఒకేచోట ఉన్న సమయంలో వాటిని దూరంగా ఉంచేలా యజమానులకు తెలియజేయాలన్నారు.

డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. –

# ఆటో కారు ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలు..

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి.. గాయపడిన వారిని తన వాహనంలో నంద్యాల ఆసుపత్రికి తరలింపు







**మహానంది అక్టోబర్ 08 (నంది పత్రిక):–** రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం సాయంత్రం మహానంది మండలం బుక్కాపురం గ్రామ పరిధిలోని మలుపు వద్ద ఆటో – కారు ఢీకొన్నాయి. తిమ్మాపురం నుండి నంద్యాలకు ప్రయాణికులు,ఉపాధ్యాయులను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోను,వేగంగా వస్తున్న కారు మరొక కారుని ఓవర్టేక్ చేయబోయి అదుపుతప్పి ఆటోను వెనుక వైపు నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడడంతో ఉపాధ్యాయులు రాఘవేంద్రమ్మ, ఉమామహేశ్వ రమ్మ,జయరాముడు, ఆటోడ్రైవర్ బాలస్వామిలకు గాయాల య్యాయి.అదే సమయంలో అటుగా వెళుతున్న ఎస్సై, సిబ్బంది మురళి గాయలతో ఉన్న వారిని చూశారు.వెంటనే ఎస్సై, సిబ్బంది,ప్రజలు ఆటోను పైకి లేపారు.ఎస్సై తన వాహనంలో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై విచారణ చేపడుతున్నామని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మానవత్వంతో స్పందించి దగ్గరుండి ఆసుపత్రికి తరలించిన ఎస్సై, పోలీస్ సిబ్బందిని ప్రజలు అభినందించారు.

# జిల్లాలోని అన్ని ప్రాంతాలలో యుద్ధప్రాతిపదికన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**ముఖ్యంగా పాఠశాలలు, వసతి గృహాలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి ట్యాంకులు పరిశుభ్రం, వైద్య పరీక్షలు**
**త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు**
**పాఠశాలలు, వసతిగృహాలలో ఫీవర్ సర్వే లు, వైద్య పరీక్షలు**
**అధికారులతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్**

ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 8 :నంది పత్రిక జిల్లాలో ఎక్కడా అంటువ్యాధులు వ్యాపించకుండా అన్ని ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా పాఠశాలలు, వసతి గృహాలలో గురువారం నాటికి పారిశుధ్య కార్యక్రమాలు, త్రాగునీటి నీటి ట్యాంకులు శుభ్రపరిచే పనులను పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. . స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం పారిశుద్ధ్యం, త్రాగునీటి వనరుల పరిశుభ్రత, విద్యార్థులకు ఫీవర్ సర్వే, వైద్య పరీక్షలు, జీఎస్టీ అవగాహన, సదరం క్యాంపుల నిర్వహణ, తదితర అంశాలపై కలెక్టర్ ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా జిల్లావ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి గురువారం నాటికి పూర్తిచేయాలన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు ,వెనుకబడిన తరగతులకు చెందిన ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, తదితర ప్రదేశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ఫీవర్ సర్వే, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఎవరైనా అతిసారం, కామెర్లు వంటి వాటితో బాధపడుతుంటే వెంటనే చికిత్సలు అందించాలన్నారు. కలుషిత త్రాగునీరు ద్వారా అతిసారం, కామెర్లు వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని, కావున త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలనీ, క్లోరినేషన్ చేయించాలని, త్రాగునీటి పైప్ లైన్లకు ఎక్కడైనా డ్రైనేజి పైప్ లైన్లు కలిసి త్రాగునీరు కలుషితం అవుతున్నాయేమోనని పరిశీలించి, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఫీవర్ సర్వే, వైద్య శిబిరాలు ఏర్పాటు, సదరం శిబిరాలు ఏర్పాట్లను మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు తనిఖీ చేయాలన్నారు. జీఎస్టీ 2. %ా% లో దీరకాలిక రోగులకు సంబందించిన ఔషదాలు, కొన్ని ఔషదాలపై పూర్తిగా జీఎస్టీ తొలగించిన విషయంపై అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సదరం క్యాంపుల సక్రమంగా నిర్వహించాలని, సదరం ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే విభిన్న ప్రతిభావంతులకు వీల్ ఛైర్లు, త్రాగునీరు, కుర్చీలు, షామియానా వంటి ఏర్పాటు చేయాలనీ, ఎక్కడా ఎటువంటి రద్దీ వంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లా పంచాయతీ అధికారి కె. అనురాధ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి .జె. అమృతం, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ. భానుప్రతాప్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ప్రభృతులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుతో గొర్రెలు మృతి



బనగానపల్లె అక్టోబర్ 8నందిపత్రిక మండల పరిధిలోని పసుపుల గ్రామంలో బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో పిడుగులతో కూడిన వర్షం కురిసింది ఈ పిడుగుపాటుకు ఐదు గొర్రెలు మృతి చెందడం జరిగింది మాదారం మద్దిలేటి కొన్ని సంవత్సరాల నుంచి గొర్రెలు పెంచుతూ జీవనం గడిపేవారు ఉరుములతో కూడిన వర్షము వలన పిడుగు పడటం జరిగింది పిడుగుపాటుకు అతని ఐదు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మేకలు గొర్రెల తో జీవనం సాగించిన మాదారం మదిలేటి ఐదు గొర్రెలు మృతి చెందడంతో దాదాపు 80 వేల రూపాయలు విలువ చేసే నష్టం జరిగిందని వాపోయారు. మద్దిలేటి మేకలు గొర్రెలు జీవనాధారంతో కుటుంబాన్ని పోసించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని మాదారం మద్దిలేటి వాపోయారు.

# ఆక్వా చెరువులు సాగుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి, వెంటనే అప్సడ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి..

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 8నంది పత్రిక జిల్లాలోని ఆక్వా చెరువులు సాగుదారులు తప్పనిసరిగా అప్సడ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ) కింద నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే 50 వేల ఎకరాల ఆక్వా చెరువులను అప్సడ క్రింద నమోదు చేసుకోవడం జరిగిందని, ఇంకా సుమారు 83 వేల ఎకరాల వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిందని తెలిపారు. "అప్సడ" లో రిజిస్టర్ అయిన వారు మాత్రమే పవర్ సబ్సిడీ, తదితర ప్రభుత్వ రాయితీలను పొందగలరు అన్నారు. అలాగే ఆక్వా ఉత్పత్తుల ఎగుమతికి కూడా అప్సడ లైసెన్స్ తప్పనిసరి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కానారేన్స్ లో ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్లు ఒక మాసం లోపు పూర్తి చేయాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికే 20 రోజులు గడువు ముగిసింది అన్నారు. అప్సడ రిజిస్ట్రేషన్ లేకుండా ఆక్వా ఉత్పత్తులు సాగుచేస్తే అట్టివారికి పెద్ద మొత్తంలో అపరాధ రుసుం విధించడం జరుగుతుందని తెలిపారు. రానున్న వారం రోజుల్లోపుగా ఆక్వా రైతులు విధిగా అప్సడ రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకునే రైతు ఎకరానికి ఒక వెయ్యి రూపాయలు రుసుము చెల్లించాల్సి ఉంటుందని, అలాగే ఎఫ్ఎంబి, పట్టాదారు పాస్ బుక్/ఆర్ఓఆర్/అడంగల్, ఆధార్ కార్డ్, లైవ్ ఆటో కాడ్, లీజ్ హెూల్డర్ అయితే లీజు అగ్రిమెంటును సంబంధిత సచివాలయాలలో అందజేసి డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఆన్లైన్లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అప్సడ రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసుకొని ప్రభుత్వ రాయితీలను పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.

# శాస్త్రీయ తేనెటీగల పెంపకం పై శిక్షణ కార్యక్రమం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో లో విజయవంతంగా ప్రారంభం




ఎమ్మిగనూరు అక్టోబర్ 8,(నంది పత్రిక) శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం నూనెగింజల మిషన్ ఎన్.బిహెచ్ఎం ఆధ్వర్యంలో నేడు బనవాసి వ్యవసాయ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన 30 మంది రైతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డా. ఎం. జాన్సన్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాల పాల్గొని తేనెటీగల పెంపక ప్రాధాన్యత,పంటల పరాగసంపర్కంలో వాటి పాత్ర,తేనె ఉత్పత్తి ద్వారా రైతులు పొందగలిగే అదనపు ఆదాయం గురించి వివరించారు. డా. కె. రాఘవేంద్ర చౌదరి,ప్రోగ్రాం కోఆర్డినేటర్,కేవీకే బనవాసి తేనెటీగల శాస్త్రీయ పెంపకం ద్వారా నూనెగింజల పంటల ఉత్పాదకత పెరుగుతుందని,రైతులు లాభదాయకమైన పంటలతో పాటు పర్యావరణ సమతుల్యతను కూడా కాపాడగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. ఎం. జాన్సన్, ఏ.డి.ఆర్.ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాల, డా.కే రాఘవేంద్ర చౌదరి కార్యక్రమ సమన్వయకర్త కె.వి.కె బనవాసి,డా. బి. సహదేవ రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆర్.ఏ.ఆర్.ఎస్., మారుతేరుబీ డా. కె. అశోక్ కుమార్ మరియు డా. మంజునాథ్,సైంటిస్ట్, ఆర్.ఏ.ఆర్.ఎస్.నంద్యాల డా. పి. సుజతమ్మ, కోఆర్డినేటర్, డిఏఏటిటిసి, కర్నూలు శివ శంకర్, డా. ఎన్. మల్లికార్జున రావు,వి.రమేశ్ పాల్గొని విజయవంతం చేశారు.రైతులు చురుకుగా పాల్గొని తేనెటీగల ఉపయోగాలు,సంరక్షణ పద్ధతులపై అవగాహన పొందారు.

# రబి సీజన్ కోసం మొక్కజొన్న విత్తన పంపిణీ



ఎమ్మిగనూరు అక్టోబర్ 18,(నంది పత్రిక) బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం,మారుటేరు ఆధ్వర్యంలో అఖిల భారత సమగ్ర వ్యవసాయం, పద్ధతులపై ఆ విభాగము వారు ఎంపిక చేసిన రైతులకు పంట,పద్ధతుల మార్పుపై మొక్కజొన్న పంటను రబి పంటగా వేసుకోవడం ద్వారా నేల సారవంతంగా మారుతుందని బుధవారం ఎమ్మిగనూరు మండల పరిధి పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిలో వివిధ గ్రామాల 50 మంది రైతులకు ఉచితంగా మొక్కజొన్న విత్తనాన్ని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి సహదేవ రెడ్డి మాట్లాడుతూ అడ్వాంటా కంపెనీ %ూాజ 751 జుూ×ుజు% రకాన్ని 60లి20 సెం.మీ దూరంతో నాటుకోవాలి, అలాగే విత్తన శుద్ధి మరియు కలుపు నియంత్రణ మొక్కజొన్న లో సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించడం జరిగింది అలాగే ఈ రకం సగటుగా 40 నుంచి 42 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. జాన్సన్, ఏ.డి.ఆర్., ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాలబీ డా. కే. రాఘవేంద్ర చౌదరి, కె.వి.కె. బనవాసిబీ డా. బి. సహదేవ రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఆర్.ఏ.ఆర్.ఎస్., మారుతేరుబీ డా. కె. అశోక్ కుమార్ మరియు డా. మంజునాథ్, సైంటిస్ట్, ఆర్.ఏ.ఆర్.ఎస్., నంద్యాలబీ డా. పి. సుజతమ్మ, కోఆర్డినేటర్, డిఏఏటిటిసి, కర్నూలుబీ శ్రీ శివ శంకర్, డా. ఎన్. మల్లికార్జున రావు, శ్రీ వి. రమేశ్ గారు, కె వి కే శాస్త్రవేత్తలు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహెూత్సవాలు.





మైలవరం అక్టోబర్ 8 నంది పత్రిక కర్మల వారి పల్లె గ్రామములో వెలసిన శ్రీ.చౌడేశ్వరి అమ్మవారి సన్నిధిలో ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డిలి మైలవరం మండలంలోని కర్మలవారిపల్లె గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహెూత్సవం కార్యక్రమాలను ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తన సొంత గ్రామంలోని సొంత ఇంట్లో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతులను ఘనంగా నిర్వహించినట్లు వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సంధరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామస్థుల అందరి సహకారంతో రెండేళ్ల కొకసారి చౌడేశ్వరి అమ్మవారికి జ్యోతుల కార్యక్రమాలను గ్రామంలో సమైక్యంగా కలసి నిర్వహిస్తారని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సకాలంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో విరజిల్లాలని కోరారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామం లోని ప్రజలంతా ,సుఖ సంతోషాలతో,అభివృద్ధి చెందాలి అని అన్నారు.అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన నిండుగా మెండుగా ఉండాలి అని అన్నారు.కుటుంబ సమేతంగా చౌడేశ్వరి అమ్మవారిని దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తన సతీమణి రాధ,కుమార్తె యమ్.వి.దివ్య శ్రీ,కుమారుడు యమ్.వి.నిహాల్ రెడ్డి,బంధువులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిలో చిన్న పిల్లల వార్డులో దారుణమైన పరిస్థితి పట్టించుకోని అధికారులు




ప్రొద్దుటూరు అక్టోబర్ 8 నంది పత్రిక ప్రొద్దుటూరు లోని జిల్లా ఆస్పత్రిలో చిన్న పిల్లల వార్డులో దారుణమైన పరిస్థితి ఫ్లోరింగ్ టైల్స్ పగిలిపోయిన ముక్కలు తగిలి ప్రజలకు గాయాలవుతున్న పట్టించుకోని ఆసుపత్రి సిబ్బంది అధికారులు కనీస వసతులు కల్పించకుండా పోవడం దౌరాగ్యమైన పరిస్థితి అధికారులు హాస్పిటల్స్ సిబ్బంది ఇబ్బందికరమైన పరిస్థితులను గమనించి సరైన వసతులు కల్పించాలని కోరుతున్న ప్రజలు.....

# పారా లీగల్ వాలంటీర్లు కక్షిదారులకు, న్యాయ సేవాధికార సంస్థకు వారధిగా మంచి సేవలు అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి అన్నారు ...




ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబరు 8:నంది పత్రిక రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి, బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు పారా లీగల్ వాలంటీర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా న్యాయ సేవాధికార చైర్ పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవి మాట్లాడుతూ పారా లీగల్ వాలంటీర్లు కక్షిదారులకు, న్యాయ సేవాధికార సంస్థకు వారధిగా మంచి సేవలు అందించాలని అన్నారు. ఏటువంటి లాభాపేక్ష ఆశించకుండా స్వఛరేదంగా ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ముందుకు రావడం అభినందించవలసిన అంశమని తెలియజేశారు. పారా లీగల్ వాలంటీర్లు తమ పరిధిలోని పౌరులకు అవసరమైన న్యాయ సహాయం, న్యాయ సలహాలు అందించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ వివిధ చట్టాలు పైన పారా లీగల్ వాలంటీర్లకు పూర్తి అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పీ.వీ.ఎన్. మునీశ్వరరావు, మాస్టర్ ట్రైనర్ పి.రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకం

రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతులను (వైస్ ఛాన్సలర్‌లను) నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలక యూనివర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించడంతో పాలన, విద్యా కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి.

# మూల పెద్దమ్మ హుండీ లెక్కింపు



నంది పత్రిక గడివేముల నంద్యాల జిల్లా గదివేముల మండలం గ్రామంలో వెలసియున్న శ్రీ మూల పెద్దమ్మ దేవస్థానం గతివేములలో వాంటే లెక్కింపు జరిగి నది. ఆమ్మవారి గరసేదిలో గల 2 శాశ్వత వ్రాంచీల ద్వారా లెక్కింపు జరిగినది. రెండు శాశ్వత వాంచీల ద్వారా రూ. 8,10,575-00 రూపాయలు దేవస్థానమునకు ఆదాయం రావతము జరిగినది. ఈ బాందేల ఆదాయం సుమారు 6 నెలల కాల వ్యవధి తరువాత రూ! 8,10575-00 వచ్చి నీది. ఈ వాండీ లెక్కింపు కార్య క్రమంలో పర్యవేక్షణ అధికారి నంద్యాల తనిఖీ అధికారి) పి.వారిచం(ద్రా రెడ్డీ గారు మరియు ఆలయ కార్య నిర్వాహణ అధికారి యస్.రామలింగా రెడ్డి మరియు గ్రామ పెద్దలు అయిన డి. నరేంద్రరెడ్డి డి.రమణారెడ్డి . మరియు అర్చకులు ఆలయ సిబ్బంది మరియు నంద్యాల సేవా సమితి వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా విధులు నిర్వహించండి

## : మాజీ సర్పంచ్ శిరిగిరి రాంభూపాల్ రెడ్డి.



శిరివెళ్ల : (నంది పత్రిక) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ప్రజా క్షేమం కోరీ ఆశయానికి అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా విధులు నిర్వహించాలని కామినేని పల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. కామినేని పల్లె గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి భూ రీ సర్వే పై గ్రామ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని రైతులకు హక్కుదారులకు సమస్యలు ఎదురయ్యే విధంగా రీ సర్వే సిబ్బంది అధికారులు విధులు నిర్వహించారని అన్నారు. తమ గ్రామానికి సంబంధించి ఆర్ ఓ ఆర్ రికార్డులో 1 వ సర్వే నెంబర్ నుండి 51వ సర్వే నెంబర్ వరకు పేజీలు లేకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. స్థానిక రీ సర్వే టీం లో ఉన్నటువంటి కొందరు విలేజ్ సర్వేయర్లు రైతులకు సమాచారం ఇవ్వకుండానే పొలాల వద్దకు వెళ్లి సర్వే చేశారని తద్వారా విస్తీర?ంలో హెచ్చుతగ్గులు వచ్చాయని మరికొందరి రైతులవి రీ సర్వే రికార్డులలో పొందుపరచమని గత 20 రోజుల నుండి అడుగుతున్నప్పటికీ స్పందించడం లేదని అన్నారు. గత 15 రోజుల క్రితం ఆర్ ఓ ఆర్ రికార్డు చూపించి తమ పెద్దల పేర్లను విస్తీరా?న్ని చదివారని నిన్నటి దినం మంగళవారం నుండి ఆ పేజీ మాయం అయ్యిందని కామినేని పల్లె మాజీ ఉపసర్పంచ్ లక్క అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి చెందినటువంటి ఆర్ఓఆర్ రెవెన్యూ రికార్డులలో పేజీలు మాయం చేసిన సంఘటనపై అధికారులు తక్షణమే విచారణ జరపాలని అన్నారు. రెండు రోజులుగా ఆర్ఓఆర్ రికార్డుల పట్ల కామినేని పల్లె గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే అధికారులకు చీమకుట్టినట్లయినా లేదని నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ లక్క ఆనందరావు పేర్కొన్నారు. ఆర్ ఓ ఆర్ రికార్డులలో పేజీలు మాయమైన సంఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ నియోజకవర్గ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారికి చెడ్డపేరు వచ్చే విధంగా రైతులలో గందరగోళం సృష్టిస్తే సంబంధిత అధికారుల వైఖరిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని సిరిగిరి రాంభూపాల్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలియ జేశారు.

# సూపర్ జి ఎస్ టి.. సూపర్ సేవింగ్స్

బనగానపల్లె అక్టోబర్ 8 నందిపత్రిక కళాశాల విద్యా డైరక్టర్ ఆదేశాల మేరకు జీఎస్టి 2.0 సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ అనే అంశంపై కళాశాలలోని వాణిజ్య విభాగ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టి 2.0 రూపంలో సరళతరం చేసిన పన్నుల విధానంతో పేద మధ్య తరగతి వర్గం వారికి అనేక లాభాలు ఉన్నాయంటూ ప్రస్తుత తగ్గిన పన్ను విధానం ద్వారా ప్రజలు తమ ఆదాయాన్ని పొదుపు చేసుకోవడమే కాకుండా ఆ పోదుపును ఇతర మార్గాల ద్వారా అభివృద్ధికై వినియో గించుకోవచ్చని తెలియజేశారు. కామర్స్ ఇన్చార్జి డా. కె. రామక్రిష? విధ్యార్థులకు ఈ జీఎస్టి ని సులభతర పద్దతి ద్వారా అవగాహనను కల్పించడం జరిగింది తదుపరి విద్యార్థులకు జీఎస్టీ, సేవింగ్స్‌పై ర్యాలీ నిర్వహించారుఈ సందరరేగా కామర్స్ విభాగాధిపతి డా. కె. రామకృష?, అధ్యాపకులు డా. కె. నాగతిమ్మయ్య, శ్రీమతి సి. వరలక్ష్మి, శ్రీమతి సి. మాధవి విద్యార్థులకు జీఎస్టీ విధానం, పొదుపు ప్రాధాన్యం గురించి వివరించారు. విద్యార్థులు ర్యాలీలో జీఎస్టీపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.



# దీర్ఘకాలిక ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపడుతూ నూతన ఒరవడి కి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి...





## పెండింగ్ భూ సమస్యల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి..!

**వై ఎస్ ఆర్ కడప చీఫ్ బ్యూరో, అక్టోబర్ 8 : నంది పత్రిక** జిల్లా లో దీరకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక ద ృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందు లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో..ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను నిర్వహించారు.. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జేసీ అదితి సింగ్ తో కలసి ప్రజాపిర్యాదులను పునఃపరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి.. ఇందు లో భాగంగా దీరకాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక ద ృష్టి సారించారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... ఇందుకు ఆర్ డి ఓ లు వారి పరిధి లో గల మండలాల వారీ గా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు. ప్రజా ఫిర్యాదులలో రెవెన్యూ, భూ సమస్యలు,కోర్టు వ్యవహారాలు,కుటుంబ భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు.

వీటి తో పాటు గా .రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కి ఈ జిల్లా కు సంబంధించి అందిన పిర్యాదులను మరియు రెండు సార్లు కన్నా ఎక్కువ సార్లు ఫిర్యాదు చేసిన వారి పిర్యాదుల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులు తో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం “0” స్థాయి లోకి వచ్చేలా... ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీ దారులకు సంత ృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా క ృషి చేస్తున్నారు.. దీరకాలిక భూ సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం పరిధి లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ...కుటుంబ తగాదాల నేపథ్యంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అర్జీదారులకు తగు సూచనలు చేశారు. ఈ సందరరేగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్,భోజన సదుపాయాలను కల్పించడం జరిగింది. వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ప్రజా పిర్యాదుల పరిష్కారం నకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న క ృషి కి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.. ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమం లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప,జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్,చిన్నయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ క ృష?,అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్ఐ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

### ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8 నంది పత్రిక** గ్రామాలలో అందరూ ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండి శాంతియుతంగా జీవించాలని అలాకాకుండా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తిసుకుంటామని ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు. బుధవారం ఆళ్లగడ్డ డివిజన్ కొలిమిగుంట్ల పి ఎస్ పరిధి లోని చింతలయపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించ్చారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు మరింత చేరువై ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు కొలిమిగుంట్ల సి ఐ, పోలీస్ సిబ్బందితో కలిసి “పల్లె నిద్ర” కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనారు. గ్రామ ప్రజలకు ఫ్యాక్షనిజం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం, కుటుంబాల వినాశం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండి, శాంతియుతంగా జీవించాలనే సూచనలు చేశారు.గ్రామ సమస్యలు, వర్గ వివాదాలు, ఫ్యాక్షనిజం కారణంగా జరిగే అల్లర్లు, హత్యలు వంటి చర్యల వల్ల వ్యక్తులు మాత్రమే కాకుండా కుటుంబాలూ నష్టపోతాయని హెచ్చరించారు. ఫ్యాక్షన్ సంబంధిత కార్యకలాపాలకు దూరంగా ఉండి, గ్రామంలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పాలని గ్రామ ప్రజలను కోరారు.అనంతరం గ్రామంలోని రౌడీషీటర్లకు మళ్లీ నేర కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# సుప్రీం ఏజెన్సీ టెండర్ రద్దు చేసి చర్యలు తీసుకోవాలని

**కడప జిల్లా బ్యూరో అక్టోబర్ 8 నంది పత్రిక** ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా200 మంది సెక్యూరిటీ సూపర్వైజర్స్ లు వర్కర్లను నడిరోడ్డు మీద వదిలేసిన సేవా సుప్రీమ్ ఏజెన్సీ వారు అంబేద్కర్ రెసిడెన్షియల్ సొసైటీ అధికారులు!!!వివరాలలోకెళితే రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలు 198 స్కూలు ఉన్నాయి. ఈ స్కూళ్లలో సెక్యూరిటీ గార్డులు మరియు సూపర్వైజర్లుగా 1100 మంది వర్కర్స్ పనిచేస్తున్నారు!!ప్రస్తుతం దాదాపు 200 మంది సూపర్వైజర్లను సేవా సుప్రీమ్ ఏజెన్సీ వారు అంబేద్కర్ రెసిడెన్షియల్ సొసైటీ వారు వారిని తొలగించడం జరిగినది!!!కూటమి ప్రభుత్వం తొలగించిందని ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా ప్రచారం చేస్తున్న సేవ సుప్రీం ఏజెన్సీ వారు. ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేయడం. ప్రభుత్వానికి సంబంధం లేక పోయినప్పటికీ. ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేయడం ఇది సమందేశం కాదని తెలియజేస్తున్నాం!!కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు వీటిని గమనించి తొలగించిన రెండు వందల మంది సెక్యూరిటీ సూపర్వైజర్ లను విధుల్లోకి తీసుకునే విధంగా క ృషి!! చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నటువంటి సేవా సుప్రీమ్ ఏజెన్సీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాం!!2019 సంవత్సరంలో సేవా సుప్రీం వారు గత టిడిపి హయాంలో టెండర్ ద్వారా వర్కర్లను అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూళ్లకు నియమిస్తామని టెండర్ తగ్గించుకోవడం జరిగినది!! అప్పటినుండి ఇప్పటివరకు ఆరు సంవత్సరాలుగా వర్కర్లతో ఎట్టి చాకిరి చేపిస్తున్న సేవా సుప్రీమ్ ఏజెన్సీ వారని ఈ సందరరేగా ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వస్తున్నాము!! విషయమేమనగా ప్రభుత్వ నిబంధనలను ప్రకారం లేబర్ చట్టాల ప్రకారం ప్రభుత్వం వర్కర్స్ కు ఇచ్చే వేతనాలు ఆలస్యం అయినప్పటికీ ప్రతినెల మేమే చెల్లిస్తామని ప్రభుత్వానికి నమ్మబలికి అగ్రిమెంటు చేసుకోవడం



జరిగినది!!అదేవిధంగా ఉద్యోగంలోకి జాయిన్ చేసినప్పుడు వారికి ఉద్యోగ భద్రత కొరకై ఆర్డర్ కాపీలు ఇస్తారు. కానీ ఆర్డర్ కాపీలు కానీ ఈపీఎఫ్ కానీ ఈఎస్ఐ కానీ సక్రమంగా చెల్లించకపోగా. ఐదు నెలలకు ఒకసారి ఆరు నెలలకు ఒకసారి. అరాకొర జీతాలు ఇస్తూ వారి ఉద్యోగ భద్రతను గాలికి వదిలేస్తూ!!ఒక్కొక్క వర్కర్ పైన ఐదు వేల చొప్పున నెలకు నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలు సేవా సుప్రీం ఏజెన్సీ ఖాతాకు మళ్ళించుకోవడం గమనార్ధం!!వీటి పైన ఎవరైనా వర్కర్లు ప్రశ్నిస్తే వారిని తొలగించడం వారి ప్లేస్ లో ఇతరులను నియమించడం!!దుర్మార్గమైన చర్యకు పాలపడుతున్న సేవా సుప్రీం ఏజెన్సీ వారు!! అంతేకాకుండా 26 జిల్లాలలో మేనేజర్లను సేవా సుప్రీం ఏజెన్సీ నియమించి మీకు ఉద్యోగ భద్రత చాలా బాగా ఉంటాదని వర్కర్లను నమ్మ పలికి వర్కర్లతో 50 వేల నుండి లక్షల రూపాయలు సేవా సుప్రీం ఏజెన్సీ వారు వసూలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు అనే విషయం పలుమార్లు సోషల్ మీడియాలో పత్రికా ప్రకటనలు వచ్చినప్పటికీ ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకుండా సేవా సుప్రీం ఏజెన్సీ వారితో కుమ్మక్కై అధికారులు కూడా వర్కర్లను మోసం చేస్తున్నారని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం!! పై తెలిపిన వాటిపైన 26 జిల్లాలలో ఉన్నటువంటి వర్కర్లను తీసుకొని చలో విజయవాడ కార్యక్రమం పెట్టి సోషల్ వెలేార్ మినిస్టర్ గారి ద ృష్టికి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ద ృష్టికి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ద ృష్టికి. లేబర్ మినిస్టర్ గారి ద ృష్టికి. కార్మిక శాఖ చైర్మన్ గారి ద ృష్టికి. తీసుకెళ్తామని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం.. సేవా సుప్రీం ఏజెన్సీ సెక్యూరిటీ సూపర్వైజర్ గా నియమించుకోవడానికి అలాగే సేవా సుప్రీం ఏజెన్సీ ఏజెంట్స్ వారు ఉద్యోగం ఇవ్వడానికి ఒక్కొక్కరి దగ్గర నుంచి లక్షల నుండి అభ్యర్థుల దగ్గర నుంచి వసూలు చేయడం కూడా జరిగింది వీరికి సరైన జీతం కూడా ఇవ్వకుండా వీరికి కల్పించ వలసిన ఉద్యోగ భద్రత ఇవ్వకుండా వారికి ఇవ్వాల్సినటువంటి రాయితీలు కూడా ఇవ్వకుండా అనగా ప్రావిడెంట్ ఫండ్ మరియు ఈఎస్ఐ కార్డులు అపాయింట్మెంట్ లెటర్స్ అగ్రిమెంట్స్ ఇవి వేవి ఇవ్వకుండా వందలాదిమంది నిరుద్యోగులను సేవా సుప్రీం ఏజెన్సీ వారు మోసం చేసి పబ్బం కడుపుతున్నారు ఇటువంటి ఏజెన్సీని రద్దు చేసి చర్యలు తీసుకోవలసినదిగా కూటమి ప్రభుత్వాన్ని సేవా సుప్రీం ఏజెన్సీకి గురైన బాధితులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు ఉద్యోగం లోకి తీసుకొని పక్షంలో వందలాదిమంది ఉద్యోగులతో మరియు ప్రజా సంఘాలతో కలసి సేవా సుప్రీం ఏజెన్సీ ఏజెన్సీ పై కార్యాలయం ముట్టడి జరుగుతుందని తెలియజేస్తున్నాము అని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షులు కోరుతున్నారు..

## జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమీషన్ కేఎస్ జవహర్.

### మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వైయస్సార్ కడప జిల్లా చీఫ్ బ్యూరో, అక్టోబర్ 8 నంది పత్రిక:** తొలిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మెన్ కేఎస్ జవహర్ ను బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.అంతకుముందు ఎస్సీ కమిషన్ చైర్మన్ మధ్యాహ్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకోగా జిల్లా అధికారులు, స్థానిక నేతలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారుఎస్సీ కమిషన్ చైర్మన్ పలువురు ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్, ఎస్సీ నాయకులతో భేటీ



అయ్యారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆయన కలిసిన వారిలో కడప ఆర్డిఓ జాన్ ఐర్విన్, సోషల్ వెలేార్ డిడి సరస్వతి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, డీఎస్పీలు, ఎమ్మార్పీఎస్ విహెచ్ పి ఎస్ నాయకులు,స్థానిక నేతలు,తదితరులు ఉన్నారు

## సాంస్క ృతిక కళా బ ృందంచే సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన.



**కేసముద్రం, అక్టోబర్ 08(నంది పత్రిక):**గ్రామాలలో నెలకొన్న పరిసరాల పరిశుభ్రత, మూఢ నమ్మకాలు, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక రుగ్మతల వంటి అంశాలపై బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్క ృతిక సారధి విభాగం దర్శనం యుగేందర్ కళాబ ృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దర్శనం యుగేందర్, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, బొడ్డు కుమారస్వామి, మునికుంట్ల ఐలేష్ కుమార్, భక్కీ యాదయ్య, ఆరేపల్లి నరేష్, పందుల బిక్షపతి, కొదమూరు కీర్తి, డాంకీ రోజా, వజ్జా రాజ్యలక్ష్మి తదితర కళాకారులు పాల్గొన్నారు.

# మహానందిలో ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుక



## బలమైన హిందూ సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలి రాష్ట్ర కార్యకారిణి యుగంధర్

**మహానంది అక్టోబర్ 08 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ మహానంది ఖండ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ ఆవిరవించి 100 వసంతాలు పూర్తయిన సందరరేగా విజయదశమి ఉత్సవ వేడుక నిర్వహించారు.ముందుగా ఆర్ఎస్ఎస్ ప్రముఖులు భగవత్ ధ్వజం ఆవిష్కరించారు.రాష్ట్ర కార్యకారిణి యుగంధర్ మాట్లాడుతూ డా.కేశవరావు బలిరామ్ హెడ్గే వార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను 1925 సంవత్సరంలో విజయదశమి పర్వదినాన స్థాపించారన్నారు.సమరసతతో కూడిన సంఘటిత భారతదేశాన్ని స్థాపించాలన్న సంకల్పంతో ప్రారంభించారన్నారు. హిందూ సమాజం మేల్కొని దేశం కోసం ప్రతి ఒక్కరూ కూడా భాగస్వాములు అవుతున్నారని ఇది శుభ పరిణామం అన్నారు.శతాబ్ది ఉత్సవాలలో సంఘము ఒక ఐదు రకాల పంచ పరివర్తన కార్యక్రమాలను ఎంచుకుందన్నారు.సామాజిక సమరసత అంటే హిందూ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని పోగొట్టాలని

,ప్రతి ఒక్కరూ కూడా స్వదేశీ భావాలు కలిగి ఉండాలి అంటే స్వదేశీ వస్తువులనే ఎక్కువగా మన ఇంట్లో వాడాలన్నారు.పౌర విధులు అందరూ పాటించాలి ఉదాహరణకు ట్రాఫిక్ నియమాలను పాటించడం ఎవరిని ఇబ్బందికి గురి చేయకుండా ఉండడం,, హిందుత్వంలో కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.ఉదాహరణకు వారంలో కనీసం ఒకరోజు అందరూ గుడికి వెళ్లడం కలిసి భోజనం చేయడం,కలిసి భోజనం చేయడం.,పర్యావరణ పరిరక్షణ ఉదాహరణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం,నీటిని పొదుపుగా వాడడం,చెట్లను నాటడం వాటిని సంరక్షించడం ఇలాంటి పనులు ప్రతి ఒక్కరు చేయడం ప్రారంభించాలని,అప్పుడే దేశం బలోపేతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరి శ్రీనివాస్, నంద్యాల జిల్లా సంఘచాలక్ ,మహానంది దేవస్థానం పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,లక్కాకుల చిన్న కాశయ్య,ఖండ కార్యవాహ, ఎనకండ్ల మధు,మహానంది మండల ప్రముఖ, ప్రముఖులు,ఆర్ఎస్ఎస్ సేవకులు,తదితరులు పాల్గొన్నారు.



# చిలక శాస్త్రం... ప్రజల తలరాతను మారుస్తుందా?

### అభివ ృద్ధి చేస్తారని ఓట్లు వేస్తే.. చిలకశాస్త్రం అడుగుతున్నా ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే చిలక శాస్త్రం పై సర్వత్ర విమర్శలు

**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 8, నంది పత్రిక:** బుధవారం ఆదోని మార్కెట్ యార్డ్ లో ఇస్కాన్ సంస్థ రైతులకు అందిస్తున్న భోజన సదుపాయాన్ని ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించారు. ప్రారంభం అనంతరం అటువైపుగా వెళ్తున్న ఎమ్మెల్యే పార్థసారథికీ చిలకశాస్త్రం



చెప్పేవారు కనిపించడంతో అక్కడికి ఎమ్మెల్యే వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే చిలక శాస్త్ర చెప్పే వ్యక్తితో ఆదోని భవిష్యత్తు గురించి అడగడంతో అక్కడ ఉన్న వారంతా అవాక్కయ్యారని చెప్పవచ్చు. ఎందుకంటే ఎవరైనా చిలక శాస్త్రం చెప్పించుకోవాలంటే వారి భవిష్యత్తు గురించి చెప్పించుకుంటారు కానీ మన ఎమ్మెల్యే ఆదోని భవిష్యత్తు గురించి అడగడంతో ఒక్కసారిగా సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిసింది అని తెలుస్తుంది. ఇదేంటి ఆదోని ఎమ్మెల్యేకీ ఓట్లు వేసి గెలిపిస్తే ఈయన ఏమో చిలకశాస్త్రం అడిగి ఆదోని అభివ ృద్ధి చెందుతుందా అని అడుగుతున్నారని, చిలక శాస్త్రం నమ్మి అభివ ృద్ధిలో అడుగు వేస్తే మాత్రం ఎమ్మెల్యే పప్పులో కాలు వేసినట్లే అని పలువురు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు. ఆదోని మార్పు కోసం ఎమ్మెల్యేను ఎంతగానో నమ్మిన ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. చిలకశాస్త్రం ఏది చెప్తే అది నిజమైతే ఇక ప్రజలు,ప్రభుత్వాలు ఎందుకని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే చిలక శాస్త్రం చెప్తే చెప్పేవాళ్ల జీవితం ఎప్పుడో మారిపోయేదని అది మరిచిన ఎమ్మెల్యే ఆదోని అభివ ృద్ధి చెందుతుందా అని అడగడం అక్కడే ఉన్న వారంతా నవ్వుకోవడం జరిగింది.. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఇలాంటి ట్రిక్స్ వదిలి ఆదోని అభివ ృద్ధిపై ద ృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# విద్యార్థి పై ఉపాధ్యాయుడు దాడి కేసులో విచారణ చేపట్టిన మదనపల్లె 2వ పట్టణ పోలీసులు .





**తల్లిదండ్రుల సమక్షములో విచారణ చేపట్టిన సి. ఐ. రాజారెడ్డి**

**విద్యార్థి శేషాద్రి రెడ్డి పై దాడి చేసి న సిబ్బంది వెంకటేష్ ను వెంటనే అరెస్ట్ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ .**

**డిజిపి కీ, హెూం సెక్రటరీ కీ, హెూం మంత్రి కీ, ఉమెన్ మినిస్ట్రీ సెంట్రల్ కి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు .**

**లక్కీరెడ్డిపల్లె ప్రతినిధి అక్టోబర్ 8..నంది పత్రిక** తంబళ్లపల్లి నియోజవర్గం బి. కొత్తకోట సమీపంలోని గట్టు గ్రామపంచాయితి గట్ల వద్ద ఏర్పాటైనా రిషి వాటిక గురుకులం పాఠశాలలో ఫీజ్ చెల్లించలేదు అంటూ ఉపాధ్యాయుడి పైశాచికంతో కంటి చూపు కోల్పోయిన లక్కీరెడ్డిపల్లి మండలం కోణంపేట గ్రామపంచాయితీ కళాడివాండ్లపల్లి చెందిన కొండా శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి గత మాసం లో కంటి చూపు కోల్పోయిన కేసులో సోమవారం మదనపల్లి 2వ పట్టణ సి. ఐ. రాజారెడ్డి తల్లిదండ్రుల సమక్షంలో విచారణ చేపట్టారు. విచారణ లో భాగంగా విద్యార్థి శేషాద్రి రెడ్డి సి. ఐ. రాజారెడ్డి కి వివరిస్తూ వేద వ్యాస్ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిచే రిషి వాటిక గురుకులం లో భోధనేతర సిబ్బంది గా పని చేస్తున్న ఆర్ వెంకటేష్ అనే వ్యక్తి శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి తండ్రి అమరనాధ రెడ్డి కీ ఫోన్ ద్వారా ఒక లక్ష ఫీజు చెల్లించలాంటూ ముందుగా తెలియజేసారు. రెండు రోజుల ఆలస్యం అవ్వడంతో విద్యార్థి శేషాద్రి రెడ్డి పై వెంకటేష్ అనే సిబ్బంది తన పైశాచికత్వంను ప్రదర్శిస్తూ రాయితో విద్యార్థి పై బలంగా కొట్టడంతో ఒక్క సారిగా కన్ను పై పడి కన్ను నుండి రక్త శ్రావం అయ్యినట్లు తెలిపారు. ఉన్నట్టుండి శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి స్ప ృహ తప్పి పడిపోవడంతో పాఠశాల సిబ్బంది గుట్టు చప్పుడు కాకుండా సొంత వైద్యం చేయడంతో కుడి కన్ను లోని రేటినా పూర్తిగా జారిపోయి దెబ్బ తిన్నట్లు గమనించి,తండ్రి అమరనాధ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించ్చారన్నారు.హుటా హుటిన తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తరలించిన శేషాద్రి రెడ్డి కీ అక్కడ వైద్యులు పరీక్షల అనంతరం కంటికి ఆపరేషన్ చేయించ్చారన్నారు. అక్కడి నుండి విద్యార్థి శేషాద్రి రెడ్డి ని స్వగ్రామం అయిన లక్కీరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామం కాలాడివాళ్ళ పల్లెకు తీసుకొచ్చామన్నారు. పదో తరగతి వరకు సెప్టెంబర్ 7న విద్యార్థి పై దాడి చేయగా అదే నెల 14వ తేదీన విద్యార్థి శేష శ్రీ సభ్యులువిద్యార్థి శేషద్రి రెడ్డి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బి కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్కడి పోలీసులు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించకుండా ఆ పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కయి అక్కడ పనిచేసే భోధనేతర సిబ్బంది వెంకటేష్ పై మాత్రమే కేసు నమోదు చేసి చేతులు దులుపుకొని ఇప్పటి వరకు ఆ పాఠశాలపై గాని, వెంకటేష్ ను గాని ఇప్పటి వరకు అరెస్ట్ చేయకుండా ఎటువంటి చర్యలు తీసుకోలేదాన్నారు. ఈ తంతు ఇలా కొనసాగుతున్న నేపథ్యంలోనే పాఠశాల యాజమాన్యంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో పాటు , డిజిపి కీ, హెూం సెక్రటరీ కీ, హెూం మంత్రి కీ, ఉమెన్ మినిస్ట్రీ సెంట్రల్ తో ఫోన్ ద్వారా తెలపడం తో పాటు వాట్సప్ ద్వారా రిటర్న్ కంప్లైంట్ ఇవ్వడం, నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్( ఎన్ సి పి సి ఆర్ ) కీ పిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడు శేషాద్రి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదును ఏమాత్రం పట్టించుకోకుండా నిందితుడు వెంకటేష్, పాఠశాల యాజమాన్యం ను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం స్టేట్, సెంట్రల్ సెంట్రల్ వారికి తప్పుడు సమాచారం అందిస్తూ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఇంతటితో ఈ కేసు వదిలేయకపోతే విద్యార్థి శేషాద్రి రెడ్డి ని, తండ్రి అమర్నాథరెడ్డిని ఇద్దరిని లేకుండా చేస్తామంటూ అదే పాఠశాల లో చదువుకునే మరొక విద్యార్థి తండ్రి పాఠశాల తరపున వంత పాడుతూ కాలాడి వాండ్ల పల్లెకు వచ్చి బాధితుడు శేషాద్రి రెడ్డి చెవిన వేసినట్లు తెలిపారు. దీంతో శేషాద్రి రెడ్డి తన తండ్రికి జరిగిన విషయం తెలియజేయడంతో తన బిడ్డకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రంలో ఏ బిడ్డకు జరగకూడదు అనే నినాదంతో కేసును పై వారికి ఇవ్వడం జరిగిందాన్నారు. అనంతరం విచారణ పేరుతో మదనపల్లె నుండి వచ్చిన సిఐ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి కాలాడివాండ్లపల్లెకు వచ్చి బాధితుడు విద్యార్థి శేషాద్రి రెడ్డిని ఇంట్లో నుండి బయటికి బలవంతంగా లాక్కెళ్ళే ప్రయత్నం చేయగా విద్యార్థి శేషాద్రి రెడ్డి భయభ్రాంతులకు గురై కుప్పకూలిపోయినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ పేరుతో విద్యార్థి శేషాద్రి రెడ్డి పై బలవంతం చేస్తున్న సిఐ గోపాల్ రెడ్డి వీడియోలను స్థానికులు తీయడంతో చాటు మాటుగా డ్రెస్సు మార్చుకునే ప్రయత్నం చేసి అక్కడనుండి జారుకున్నట్లు తెలిపారు.ఇప్పటికైన ఎటువంటి అనుమతులు లేని ఆ పాఠశాల ను మూసివేసి, పాఠశాల యాజమాన్యంను అదుపులోకి తీసుకోని, నిందుతుడు వెంకటేష్ ను జైలుకు పంపాలని వారు కోరారు. తన బిడ్డకు జరిగిన అన్యాయం పై న్యాయపోరాటానికైనా తాను సిద్ధంగా ఉన్నానని విద్యార్థి శేషాద్రి తండ్రి అమర్నాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు జిల్లా ఎస్పీ నిందితులను అదుపులోకి తీసుకునేలా చొరవ చూపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.





## మార్కెట్ సెక్రటరీ తీరు మారాలి



**ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 8,నంది న్యూస్:** ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ తీరు మారాలని జనసేన నాయకులు అన్నారు. బుధవారం మార్కెట్లో ఇస్కాన్ సంస్థ రైతుల అందిస్తున్న భోజన సదుపాయాన్ని ఎమ్మెల్యే పార్థసారథి అధ్యక్షతన మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందే శారద ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం కావడంతో అధికారులు హుటాహుటిన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేపట్టారు. నూతనంగా ఏర్పడిన పాలకమండలి సభ్యులందరినీ పిలిచాల్సిన సెక్రెటరీ అదేం పట్టించుకోకుండా తూతూ మంత్రంగా కొందరు మాత్రమే ఆహ్వానించడంతో జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమనెందుకు పిలవలేదని తాము డైరెక్టర్లు గా ఉన్నాము కదా అని అధికారులకు ప్రోటోకాల్ తెలియదా అని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రారంభోత్సవం ముందు ఏర్పాటుచేసిన బ్యానర్లో తమ జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప ఫోటో లేకపోవడంతో మరింత కోపద్రులైన జనసేన నాయకులు ఏకంగా సెక్రెటరీ కార్యాలయంలోకి వెళ్లి మీరు ఎలా మా పార్టీ ఇంచార్జ్ ఫోటో వేయలేదని నిలదీశారు. కానీ సెక్రెటరీ ఇది అధికారిక కార్యక్రమం ఇందులో ప్రోటోకాల్ వాళ్లు మాత్రమే ఉంటారని ఎంత చెప్పినా వాళ్లు వినకుండా తమ ఇంచార్జ్ ఫోటో ఉండాలని మొండిగా వాదించడంతో సెక్రెటరీ చేసేదేం లేక నెక్స్ట్ టైం ఇలా జరగకుండా చూస్తామని సమాధానం ఇచ్చాడు. కానీ సెక్రటరీ తీరు వల్ల టిడిపి పార్టీకి చెందిన డైరెక్టర్లు కూడా పూర్తిగా అసంతృప్తి చెందినట్లు తెలుస్తుంది.

## వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని అధికారులకు సూచన



**ఎన్టీఆర్ చీఫ్ బ్యూరో అక్టోబర్ 8నంది పత్రిక** జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాయకాపురంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గ ృహాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు తాగునీరు అందిస్తున్న వ్యవస్థను పరిశీలించారు. తాగేందుకు మినరల్ వాటర్ అందిస్తున్నామని వసతి గ ృహ అధికారులు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ ఆవరణలోని కిచెన్ గార్డెన్ పరిశీలించి.. గార్డెన్ అభివ ృద్ధికి అవకాశం ఉన్నందున ఆ దిశగా ద ృష్టి సారించాలని ఆదేశించారు. పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తగా చూడాలని ఆదేశించారు. ఈ మధ్య ఎవరైనా విష జ్వరాలు లేదా డయేరియా బారిన పడ్డారా అని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లతోపాటు మిగిలిన అన్ని వసతులు సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని.. పరిశు భ్రతకు ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. వసతి గ ృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట వసతి గ ృహ సంక్షేమ అధికారులు కె.సరోజ గ్రేస్, పి. సుజాత ఉన్నారు.

## ఉపాధి హామీలో పారదర్శకతకు ముఖ ఆధారిత హాజరు

**- త్వరితగతిన శ్రామికుల ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తిచేయండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 8నంది పత్రిక** ఉపాధి హామీ పథకంలో పారదర్శకతను మరింత పెంచేందుకు, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చేసేందుకు వేతనదారుల ముఖ ఆధారిత హాజరు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆధార్ డేటా, ఈ-కేవైసీతో ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ ఎంపీడీవోలు, డ్వామా అధికారులు, సిబ్బందితో కలెక్టరేట్ నుంచి వీడియో కానారేన్స్ నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులను సమీక్షించడంతో పాటు పథకం అమల్లో పురోగతిపై దిశానిర్దేశం చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉపాధి శ్రామికుల ముఖ గుర్తింపు హాజరు నమోదుకు సంబంధించిన ఫేస్ - ఆర్డీ అండ్ ఎన్ఎంఎంఎస్ యాప్ను ఫీల్డ్ అసిస్టెంట్లు డౌన్లోడ్ చేసుకునేలా ఎంపీడీవోలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించేందుకు అవసరమైన ప్రణాళికపై ద ృష్టిసారించాలన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు చూస్తే సగటు వేతనం విషయంలో గంపలగూడెం, కంచికచెర్ల, జగ్గయ్యపేట మండలాలు మొదటి మూడుస్థానాల్లో నిలిచాయని.. ప్రతి మండలం ఈ విషయంలో ప్రగతి చూపేందుకు క ృషిచేయాలన్నారు. జిల్లాలో 2025-26లో 4 వేల ఎకరాల ఉద్యానపంటల సాగును లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటివరకు 3,745 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా మునగ సాగుకు 880 ఎకరాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఉద్యాన పంటల సాగుతో కలిగే ప్రయోజనాలను రైతులకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది వివరించాలన్నారు. స్వరా?ంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించి కీలక ప్రగతి సూచికల్లో (కేపీఐ) పురోగతిపైనా అధికారులు ద ృష్టిసారించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపట్టే సీసీ రోడ్లు, పశువుల షెడ్లు, మ్యాజిక్ డ్రెయిన్లపైనా చర్చించి, కలెక్టర్ లక్ష్మీశ సూచనలు చేశారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము తదితరులు పాల్గొన్నారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## కాలం చెల్లిన, నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

**ఔషధ దుకాణాల కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 8నంది పత్రిక** జిల్లాలోని ఔషధ దుకాణాల్లో కాలం చెల్లిన, నిషేధిత మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ హెచ్చరించారు కలెక్టర్ లక్ష్మీశ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఔషధ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఔషధ దుకాణాల కార్యకలాపాలపై ఆరా తీశారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనముతో నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. అనుభవం లేని వ్యక్తులు మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏ దుకాణంలోనైనా ఫార్మసిస్టులు లేకుండా ఔషధాలు విక్రయిస్తే చర్యలు తప్పన్నారు. తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ఫార్మసిస్టులు ఔషధాలు అందించాలని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని.. ఎప్పటికప్పుడు తనిఖీలకు సంబంధించి నివేదికలు అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ కె. అనిల్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు

## జి ఎస్ టీ పై సదస్సు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8నంది పత్రిక** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు గాయత్రి ఆధ్వర్యంలో, 2.0, ాబజూవతీ +ూ ా-బజూవతీ ఖుజఱఅస్త్రం%, దీనిపై అవగాహన సదస్సు నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డు సచివాలయం, నుండి వెలేరే డిపార్ట్మెంట్ ఆఫీసర్ చెన్నకేశవ రెడ్డి, మౌలాలి హాజరు అయ్యారు, విద్యార్థులకు జి ఎస్ టీ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగానే గత మూడు రోజులుగా విద్యార్దినీ విద్యార్థులకు, పెయింటింగ్ పోస్టర్స్, వ్యాసరచన మరియు వక్త ృత్వము పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులకు సత్కరించాము, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా గంగన్న అధ్యాపకులు,నాగ మస్తాన్, కాశీ విశ్వనాథ్, వెంకటేష్ కుమార్,వెంకట సుబ్బయ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# శాసన వ్యవస్థ కమిటీలకు అధికారులు జవాబుదారితనం వహించాలి






**ఆదాయ వ్యయాలు ఖాతాల నిర్వహణ లో పారదర్శకత పాటించండి.....**

**ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ కూన రవికుమార్**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో ఏడు ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై సమీక్ష**

**ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించిన కమిటీ**

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 నంది పత్రిక** ఖర్చు చేసే ప్రతి పైసా గురించి ప్రభుత్వ రంగ సంస్థలు శాసన వ్యవస్థకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని ప్రభుత్వ రంగ సంస్థల సంఘం చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏడు ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన పియుసి చైర్మన్, సభ్యులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ స్వాగతం పలికారు. ఈ సందరరేగా పియుసి చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ.... సొసైటీలతో కలిపి రాష్ట్రంలో సుమారు 236 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయని చెప్పారు. వీటికి సంబంధించిన వార్షిక ఆడిట్ నివేదికలు, ఆదాయ, వ్యయాలు, వాటి ఖాతాల (అకౌంట్స్) పై కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. శాసన వ్యవస్థ స్టాట్యూటరీ కమిటీలలో ప్రభుత్వ లెక్కల సంఘం (పిఎసి), అంచనాల సంఘం, ప్రభుత్వ రంగ సంస్థల సంఘం (పియుసి) ఉన్నాయని చెప్పారు. కొన్నేళ్లుగా ప్రభుత్వ రంగ సంస్థల సంఘం కాగితాలకే పరిమితమైందని, దీని గురించి సంస్థల ఉన్నతాధికారులకు కూడా అవగాహన ఉండడం లేదని అన్నారు. కొన్ని సంస్థల అధికారులు ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీ సిపిడిసిఎల్, ఏపీ ఆయిల్ ఫెడ్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ల నివేదికలను కూలంకషంగా చర్చించారు. ఏపీ సీపీడీసీఎల్ కు ప్రభుత్వం, ప్రజల నుంచి అందాల్సిన బకాయిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెక్యూరిటీ డిపాజిట్ మొత్తాన్ని ఎందుకు తిరిగి చెల్లించడం లేదని, ఎక్కువ వసూలు చేసి తక్కువ ఎలా తిరిగిస్తారని ప్రశ్నించారు? కమిటీ సభ్యుడు వసంత కృష? ప్రసాద్ మాట్లాడుతూ.. కరెంటు తీగలు తక్కువ ఎత్తులో ఉండటంవల్ల జి. కొండూరు మండలంలో ఒకరు చనిపోయారని వీటిపై దృష్టి పెట్టాలని సూచించారు. మరో సభ్యుడు అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాలు జారకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కొన్ని సందరాల్లో మానవ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇలాంటివి జరగకుండా చూడాలని చెప్పారు. ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ లిమిటెడ్(ఏపీ ఆయిల్ ఫెడ్)... లాభాల్లో కొనసాగుతుండటంపై ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ అభినందనలు తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ,ప్రభుత్వ రంగ సంస్థల సంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు గౌతు శిరీష, అయితా బత్తుల ఆనందరావు,వర్ల కుమార్ రాజా, తెనాలి శ్రావణ్ కుమార్, వసంత కృష? ప్రసాద్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, శాసనసభ సంయుక్త కార్యదర్శి సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శి నాగ మునెయ్య, విభాగాధికారి సతీష్, విజయవాడ ఆర్డీవో చైతన్య, డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఔషదాలు, జీవిత, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కలిగించాలి

**వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు చీఫ్, బ్యూరో అక్టోబర్, 8 నంది పత్రిక:** ఔషదాలు, జీవిత, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం సాయంత్రం 'సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్' మూడవ వారం కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలి కానరేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దీరెకాలిక వ్యాధిగ్రస్తులు వినియోగించే ఔషదాలతోపాటు, కొన్ని ప్రధాన ఔషదాలు, జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ పూర్తిగా తొలగించారని, వీటిపై ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగించేందుకు జిలాల్లోని పిహెచ్సి, సిహెచ్సి, ఏరియా ఆసుపత్రులలోను, మండల కేంద్రాలలోను అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా జీఎస్టీ ఫలాలు ద్వారా సామాన్య ప్రజలకు ఏ విధంగా ఉపయోగం కలుగుతుంది అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబందించిన ఫోటోలు, సమాచారం జీఎస్టీ వెబ్సైట్ లో పొందుపరచాలన్నారు. మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పురస్కార గ్రహీతలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి....

**వచ్చే ఏడాది మరిన్ని పురస్కారాలు అందుకోవాలి....**

**స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలి.....**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....**



**రావులపాలెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 నంది పత్రిక** ప్రతీ ఒక్కరికీ స్వఛమైన తాగునీరు, మంచి ఆహారం ఎంత అవసరమో, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వఛారేధ్ర సాధ్యమవుతుందని, స్వఛారేధ్ర ద్వారానే స్వరా?ంధ్ర సాకారం అవుతుందని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం స్వఛ్ ఆంధ్ర పురస్కారాల గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ స్వఛ్ పంచాయతీగా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, కె.ఎస్ కృష?మాచార్యులు,రావులపాలెం డిపో మేనేజర్ వై వి వి ఎమ్ కుమార్ ను జిల్లా స్థాయిలో పురస్కారాలు అందుకున్న కొత్తపేట ఎంపీడీవో నరేష్ కుమార్,కొత్తపేట సీహెచ్సీ డా. జి దుర్గాప్రసాద్,గోపాలపురం గవర్నమెంట్ హోమియో డిస్పెన్సరీ డా.అలుగుల రవి రాజశేఖర్, అవంతి ప్రోజన్ పుడ్స్ తరపున చిదంబరం, ఈతకోట ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ నుంచి భారతీకుమార్, మడికి ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ సుహాసినీరాణి,ఆలమూరు జీహెచ్ఎస్ బి.అప్పాజీ,జొన్నాడ అంగన్వాడీ కార్యకర్త గెద్దాడ ఆదిలక్ష్మి, ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు 596 మార్కులు సాధించిన కలవచర్లకు చెందిన విద్యార్థి పి మోహనకృష?, విద్యార్థి సోదరి 590 మార్కులు సాధించిన కావ్యశ్రీ దుర్గలను ఘనంగా సత్కరించారు. స్వఛ్ పురస్కారాలను అందుకున్నవారిని మిగిలినవారు ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని ఈ సందరరేగా ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది నియోజకవర్గం నుంచి మరిన్ని పురస్కారాలు సాధించాలని అన్నారు.స్వఛ్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి గ్రామపంచాయతీ మొదలుకొని ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష?, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),గుత్తుల రాంబాబు,కేతా శ్రీను,ఈదాల సత్యనారాయణ మూర్తి,కొప్పిశెట్టి ప్రసాద్,గనిశెట్టి వీరేష్, కుసంపూడి రామకృష?ంరాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశ చరిత్రలో ఏపీకి అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి



**రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇనోటెక్ డేటా సెంటర్ ఏర్పాటు**

**రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం**

**26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు**

**మెగా ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయం**

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు**

**ఇప్పటి వరకూ 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్లు పెట్టుబడులు- 6.20 లక్షల ఉద్యోగ అవకాశాలు**

**అమరావతి, చీఫ్ బ్యూరో అక్టోబరు 08:నంది పత్రిక** పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇనోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. రూ.87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం సమీపంలోని రాంబిల్లి వద్ద మూడు క్యాంపస్లలో రైడెన్ ఇనోటెక్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. విశాఖకు రానున్న కేబుల్ ల్యాండింగ్ స్టేషన్కు అనుసంధానంగా ఈ క్యాంపస్లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల ద్వారా రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. దాదాపు 3 గంటల పాటు సుదీరెంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశం..ఇంధన రంగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఏరో స్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగాలతో పాటు పర్యాటకానికి ఊతం ఇచ్చేలా ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులకు ఆమోదాన్ని తెలియచేసింది. రైడెన్ ఇనోటెక్ డేటా సెంటర్ ద్వారా దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఏపీకి సాధించటంపై ఐటీ శాఖామంత్రి నారా లోకేష్కు ముఖ్యమంత్రి, మంత్రులు అభినందనలు తెలియచేశారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే డేటా సెంటర్లు ఏపీకి టెక్నాలజీ గేమ్ చేంజర్గా మారతాయని అన్నారు. కేవలం 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సతాలీతాలు ఇస్తున్నాయని సీఎం ఈ సందరరేగా వ్యాఖ్యానించారు. విశాఖ పారిశ్రామిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎకనమిక్ కారిడార్ తరహాలోనే రాయలసీమకూ ఓ ప్రత్యేక కారిడార్ను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించారు. ఆమేరకు మూడు ప్రాంతాలను పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తూర్పుగోదావరి నుంచి శ్రీకాకుళం వరకూ విశాఖ ఎకనామిక్ రీజియన్ను ఏర్పాటు చేస్తున్నామని అదే తరహాలో అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకూ ఒక ఆర్థిక ప్రగతి రీజియన్ను , నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో ఎకనామిక్ డెవలప్మెంట్ రీజియన్లను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు అభివృద్ధి అవుతున్నాయని సీఎం అన్నారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉన్న రాయలసీమ ఆగ్రో ప్రాసెసింగ్ హబ్గా మారుతోందని త్వరలోనే ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేంద్రంగా ఈ ప్రాంతం మారుతుందని అన్నారు. అమరావతి రాజధాని నగరం క్వాంటం వ్యాలీతో నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా మారుతుందని సీఎం అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును కూడా అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీని కోసం ల్యాండ్ బ్యాంక్ను సిద్ధం చేసుకుని ప్రాజెక్టులను ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. తిరుపతిలో ఉన్న కలినరీ ఇనిస్టిట్యూట్ను డీమ్డ్ యూనివర్సిటీగా హోదా పెంచి వివిధ సంస్థలను అనుసంధానించాలని పేర్కొన్నారు. కూచిపూడి, థింసా లాంటి సంప్రదాయాలతో పాటు వివిధ ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసే అంశంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటీవల విజయం సాధించిన విజయవాడ ఉత్సవ్ తరహాలోనే విశాఖ, రాజమహేంద్రవరం లాంటి చోట్ల కూడా ఉత్సవ్లను నిర్వహించాలని సూచించారు.

**మెగా పారిశ్రామిక ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు** అమెరికాలో వర్జీనియా నగరం డేటా వ్యాలీగా ఉందని.. ప్రస్తుతం విశాఖ కూడా రైడెన్, గూగుల్ ప్రాజెక్టులతో డేటా వ్యాలీగా రూపొందుతుందని ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. టీసీఎస్ సంస్థ కూడా ఇక్కడ త్వరలోనే క్యాంపస్ను ప్రారంభించనుందని.. ఒక్క విశాఖ నగరంలోనే 5 లక్షల మందికి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. ఐటీ సంస్థల్లు, అందులో పనిచేసే ఉద్యోగులకు హౌసింగ్తో పాటు రహదారులు, ఇతర మౌలిక వసతులు ఉండేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్తో స్థానిక టౌన్ షిప్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అనకాపల్లి నుంచి విజయనగరం వరకూ ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. వీటితో పాటు 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రామాయపట్నం సమీపంలో వస్తున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీతో పాటు ఆర్సెలార్ మిట్టల్, రైడెన్ డేటా సెంటర్ లాంటి భారీ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యే వరకూ పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులకు లాజిస్టిక్స్ను ఇంటిగ్రేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలు, నీటి సరఫరా, వినియోగం లాంటి అంశాలపై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. 2028 నాటికల్లా జిందాల్ స్టీల్ ప్లాంట్ పూర్తి చేసేలా చూడాలని సీఎం పరిశ్రమల శాఖను ఆదేశించారు. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, అనగాని సత్యప్రసాద్తో పాటు సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. 11వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు ఇవీలియాక్మే ఊర్జా ఒన్ లిమిటెడ్ – అనంతపురం జిల్లాలో సౌర విద్యుత్ ప్రాజెక్టులో రూ.2 వేల కోట్ల పెట్టుబడి, 1380 మందికి ఉద్యోగాలు.టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ అనంతపురం జిల్లాలో 400 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు రూ.2 వేల కోట్ల పెట్టుబడి, 1,380 మందికి ఉద్యోగాలు.చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విజయనగరం జిల్లాలో పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టు రూ.12,905 కోట్ల పెట్టుబడి, 3వేల మందికి ఉద్యోగాలు ఆంప్లిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టు రూ.15.10 కోట్లు పెట్టుబడి . రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ కర్నూలు జిల్లా ఓర్వకల్లు లో ఎఫ్ఎంసీజీలో రూ.758 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు. గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ రూ.208 కోట్ల పెట్టుబడులు, 66 మందికి ఉద్యోగాలు ఎస్వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ రూ.201 కోట్ల పెట్టుబడి, 436 మందికి ఉద్యోగాలు .ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.33 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు .దస్పల్లా అమరావతి హోటల్స్ అమరావతిలో రూ.200 కోట్ల పెట్టుబడి, 400 మందికి ఉద్యోగాలువీఎస్కే హోటల్స్ రిసార్ట్స్ అరకు వ్యాలీలో రూ.55 కోట్ల పెట్టుబడి, 98 మందికి ఉద్యోగాలు .శ్రీవేంకటేశ్వరా లాడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీశైలంలో రూ.83 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు . సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ అమరావతిలో రూ.117 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు . మైరా బే వ్యూ రిసార్ట్స్ కొత్తవలసలో కన్వెన్షన్ సెంటర్ కు రూ.256 కోట్ల పెట్టుబడి ఎస్వీఎస్ కనస్ట్రక్షన్స్ కాకినాడ లో రూ.87 కోట్ల పెట్టుబడి, .రైడన్ ఇనోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ డేటా సెంటర్ ఏర్పాటుకు రూ.87,520 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు. ఇమాజినేటివ్ టెక్నో సొల్యూషన్స్ ఇండియా విశాఖ కాపులుప్పాడ లో ఐటీ లాజిస్టిక్స్ రూ.140 కోట్ల పెట్టుబడి, 2600 మందికి ఉద్యోగాలు శాన్వీరా ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనకాపల్లిలో అడ్వాన్స్ కార్బన్ కాంప్లెక్స్ రూ.2600 కోట్ల పెట్టుబడి, 800 మందికి ఉద్యోగాలు శ్రీ సిమెంట్ లిమిటెడ్, పలనాడులో సిమెంట్ ఫ్యాక్టరీ విస్తరణ రూ.2260 కోట్ల పెట్టుబడి, 350 మందికి ఉద్యోగాలు .రేమండ్, జేకే మైనీ ప్రెసిషన్ టెక్నాలజీ అనంతపురంలో ఏరో స్పేస్ ఆటోమోటివ్ కాంపోనెంట్ రూ.430 కోట్ల పెట్టుబడి, 4,096 మందికి ఉద్యోగాలు రేమాండ్ జేకే మైనీ గ్లోబల్ ఎరోస్పేస్ లిమిటెడ్, అనంతపురంలో ఏరోస్పేస్ కాంపోనెంట్లు రూ.510 కోట్ల పెట్టుబడి, 1400 మందికి ఉద్యోగాలు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్, ప్రకాశం జిల్లా దొనకొండ వద్ద రూ.1200 కోట్ల పెట్టుబడి, 1400 మందికి ఉద్యోగాలు. అలీప్ ఓర్వకల్లు వద్ద మహిళా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కోసం రూ.36.25 కోట్ల పెట్టుబడి, 3000 మందికి ఉద్యోగాలు . అవంతీ వేర్ హౌసింగ్ సర్వీసెస్ విశాఖలో గుర్రమ్ పాలెం, రూ.319 కోట్ల పెట్టుబడి .అస్సెల్ ఈఎస్ జీ కర్నూలు జిల్లా కృష?గిరిలో రూ.300 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు ఫెయిర్ ఎక్స్ పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ మల్లవెల్లి లో మెగా ఫుడ్ పార్క్ కోర్ ప్రాసెసింగ్ సెంటర్ జెఎస్ డబ్ల్యూ ఇండస్ట్రియల్ పార్క్, విజయనగరంలో ప్రైవేట్ మెగా ఇండస్ట్రియల్ పార్క్, రూ.531 కోట్ల పెట్టుబడి, 45000 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.



# ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్ల సమ్మెపై మంత్రి మండిపల్లి ఆరా



**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 నంది పత్రిక** సమ్మెపై బుధవారం రాష్ట్ర రవాణా శాఖమంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు ఆర్టీసీ అధికారులను వివరణ కోరారు. ఊరులో ఆళ్లగడ్డ డిపో డ్రైవర్ పై దాడిని తీవ్రంగా ఖండించారు విధి నిర్వహణలో సిబ్బందిపై దాడులు జరగడం శోచనీయం ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్సు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com